జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 19 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 295 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్

ఎన్నికల కమిషనర్‌గా వివేక్ జోషి

సోమవారం రాత్రి రెండు గెజిట్ నోటిఫికేషన్లు వేర్వేరుగా విడుదల

రాజీవ్ కుమార్ పదవీకాలం ఫిబ్రవరి 18తో ముగియనుండటం వల్ల నూతన సీఈసీని ఎంపిక

2

## అర్ధరాత్రి నిర్ణయం సరికాదు

- సీఈసీ ఎంపికపై విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం అగౌరవప్రదమైన చర్య

2



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను

## అక్రమంగా తరలిస్తోంది

- ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపణ
- కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం జోక్యం చేసుకోవాలన్న మంత్రి
- కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించడానికి టెలిమెట్రీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- గంగా, యమునా తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి

ప్రజా జ్యోతి, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలిస్తోందని, దీనిని కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. జైపూర్ లో కేంద్ర జలశక్తి ఆధ్వర్యంలో జరిగిన నీటిపారుదల శాఖ మంత్రుల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి నిల్వ సదుపాయాలు, నీటి సరఫరా - మిగతా2లో

కుంభమేళాలో 55 కోట్ల మంది

## భక్తుల పుణ్యస్నానాలు

- ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటన
- కుంభమేళాకు తరలి వస్తున్న భక్తులు
- మానవ చరిత్రలో అతిపెద్ద కార్యక్రమమన్న ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం
- 110 కోట్ల మంది సనాతనుల్లో దాదాపు సగం మంది పుణ్యస్నానమాచరించారన్న ప్రభుత్వం



# సైబర్ సేఫ్టీలో తెలంగాణ ముందుండాలి



- షీల్డ్ 2025 ప్రారంభోత్సవంలో సీఎం
- సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యం
- దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా
- ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు.
- సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది

హైదరాబాద్

దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు ఇవాళ షీల్డ్ 2025ని నిర్వహించుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన షీల్డ్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో అయన మాట్లాడారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ను అభినందిస్తున్నా. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉంది. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన - మిగతా2లో



## ‘ఏంటా మాటలు?

- సమాజమే సిగ్గుపడేలా ఉన్నాయి’
- యూట్యూబర్ అల్హాబాదియాపై సుప్రీంకోర్టు ఫైర్
- యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియాకు సుప్రీంకోర్టులో ఊరట
- రణవీర్‌ను అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

## మహా కుంభ్‌కాదు.. మృత్యుకుంభ్’

- సీఎం మమతా బెనర్జీ వివాదాస్పద వ్యాఖ్యలు
- ‘కుంభమేళాకు వెళ్లి భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు
- యూపీ సర్కార్ వీఐపీల కోసమే ఏర్పాట్లు చేసింది

2లో



## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు నడపండి

- ఆర్టీసీ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం
- ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బస్సులు నడపాలన్న మంత్రి
- రద్దీగా ఉండే బస్టాండ్లలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్న మంత్రి

2లో

# రేవంత్‌వి దొంగ మాటలు

- సీఎం రేవంత్ ఏ ఒక్క హామీనైనా అమలు చేశారా
- రేవంత్‌కు రియల్‌ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టదు...
- 12 కాలాల పాటు 73 వేల కోట్లు రైతుల అకౌంట్‌లలో వేసిన ఘనుడు కేసీఆర్
- ఇప్పుడు రేవంత్ దొంగ మాటలు.. మోసం మాటలు చెప్పి మొండి చెయ్యి చూపారు
- బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేశారు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో 430 మంది రైతులు రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు.



రంగారెడ్డి/ మహబూబ్‌నగర్

తొందరలోనే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక రాబోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. మంగళవారం ఆమన్‌గల్‌లో బీఆర్ఎస్ నేతృత్వంలో రైతు మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి కొండగల్‌కు వలసపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. “రేవంత్ రెడ్డి అత్తగారి ఊరికి వచ్చినా... వారికి ఏమైనా చేశారా అని చూద్దాం అని వచ్చిన” అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో రైతు రారాజుగా ఉండేవాడని తెలిపారు. ఎవ్వరూ అప్పు అడిగే పరిస్థితి లేకుండే అని.. ప్రతీ సీజన్‌లో టింగ్ టింగ్‌మని రైతు బంధు పడేద న్నారు. కానీ.. రేవంత్ టింగ్ టింగ్ అనకుండా టకి టకీ పడతాయి అని అన్నారు కానీ ఎవ్వరికీ పడలేదని విమర్శించారు. - మిగతా3లో

# ఏపీలోని యూనివర్శిటీలకు వీసీల నియామకం

అమరావతి



ఆంధ్రప్రదేశ్‌లోని పలు యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియమిస్తూ గవర్నర్ అబ్దుల్ నజీర్ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. విశాఖపట్నంలో ఉన్న ఆంధ్రా వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ జి.పి.రాజశేఖర్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఐఐటీ ఖరగ్‌పూర్‌లో గణితశాస్త్ర ఆచార్యునిగా చేస్తున్నారు. కాకినాడ జేఎన్టీయూ వీసీగా ప్రొఫెసర్ సీఎస్ఆర్‌కే ప్రసాద్‌ను నియమించారు. ప్రస్తుతం ఆమన వరంగల్ నిట్‌లో సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా ఉన్నారు. యోగి వేమన వర్సిటీకి వీసీగా ప్రొఫెసర్‌గా పి.ప్రకాశ్‌బాబు నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన హెచ్‌సీయూ, స్కూల్ ఆఫ్ లైఫ్‌సైన్సెస్‌లో బయో టెక్నాలజీలో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. వీరంతా మూడేళ్లపాటు ఆయా వర్సిటీలకు వీసీగా కొనసాగనున్నారు. నూతనంగా నియమించిన - మిగతా2లో

ఎస్సీ వర్గీకరణ అంశం...

## ఏకసభ్య కమిషన్ కాలపరిమితి పొడిగింపు

- ఎస్సీ వర్గీకరణ అంశంపై జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో కమిషన్
- షమీమ్ అక్తర్ కాలపరిమితిని మార్చి 10 వరకు పొడిగించిన ప్రభుత్వం
- గతంలో ఒకసారి గడువు పొడిగించిన ప్రభుత్వం

2లో

# ‘ఏంటా మాటలు?

ఇండియాస్ గాట్ లాటెంట్ షోలో కుటుంబ వ్యవస్థపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మదిలో ఉన్న మురికిని యూట్యూబ్ షోలో వాంతి చేసుకున్నట్లుగా ఉందని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అశ్లీలత, అసభ్యతకు పారామీటర్లు ఏమిటని రణవీర్ తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. అయితే, ఈ కేసులో అరెస్టు నుంచి రణ్?వీర్?కు సర్వోన్నత న్యాయస్థానం మధ్యంతర రక్షణ కల్పించింది.

‘మీరు అన్న మాటాలు సమాజమే సిగ్గుపడేలా ఉన్నాయి. పాపులారిటీ ఉన్నంత మాత్రాన ఏది పడితే అది మాట్లాడటానికి సమాజం అనుమతించదు. మీ మెదడులోని చెత్తనంతా ఆ షో ద్వారా బయటపెట్టారు. ఇలాంటి భాషను ఎవరైనా ఇష్టపడతారా? ఇలాంటి వ్యక్తులకు కోర్టు ఎందుకు రక్షణ కల్పించాలి’ అని సుప్రీం ప్రశ్నించింది.

ముంబయి, గువాహటీలో రణ్‌వీర్‌పై దాఖలైన కేసుల్లో అరెస్టు చేయకుండా ముందస్తు రక్షణ కల్పించిన సుప్రీంకోర్టు, కొత్తగా ఎలాంటి కేసులు నమోదుచేయడానికి వీల్లేదని ఆదేశాలు జారీచేసింది. ఇదే సమయంలో తదుపరి ఆదేశాలిచ్చేవరకూ రణ్‌వీర్‌తోపాటు అతని సహచరులు తమ యూట్యూబ్ ఛానెల్‌లో ఎలాంటి ఎపిసోడ్‌లు ప్రసారం చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. రణ్‌వీర్ తన పాస్‌పోర్టును ఠానే పోలీస్‌స్టేషన్‌లో సమర్పించాలని ఆదేశించిన సుప్రీంకోర్టు, ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచివెళ్లరాదని ఆదేశించింది. మహారాష్ట్ర, అసోంలో దాఖలైన ఎఫ్?ఐఆర్?లకు సంబంధించిన విచారణలకు సహకరించాలని రణ్‌వీర్ అల్లాబాదియాకు సూచించింది.

**‘ప్రభుత్వం ఏదైనే చేస్తే సంతోషిస్తాం- లేదంటే వదిలిపెట్టం!’**

యూట్యూబ్?లో వచ్చే అశ్లీల కంటెంట్? గురించి ఏమైనా చేయాలనుకుంటున్నారా అని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. మీరు(ప్రభుత్వం) ఏమైనా చేయాలనుకుంటున్నారా? ఒకేవేళ మీరు ఏమైనా చేయాలనుకుంటే సంతోషిస్తాం. లేకపోతే మేము ఈ వ్యాక్యూమ్?ని వదిలిపెట్టం. యూట్యూబ్? ఛానెళ్లు, యూట్యూబర్లు దుర్వినియోగం చేస్తున్న ఈ గ్యాప్?ను వదిలిపెట్టబోము” అని జస్టిస్? సూర్య కాంత్ అదనపు సొలిసిటర్? జనరల్? ఐశ్వర్య భాటికి చెప్పారు. ఈ విషయంలో అటార్నీ జనరల్?, సొలిసిటర్ జనరల్ సహాయం కోరారు.

**అసలేం జరిగిందంటే**

ఐజీఎల్ షోలో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడం వల్ల ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నాడు. దానిపైనే తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.

# కాంగ్రెస్ ప్రచారం చేసుకోలేకపోతోందా?

**హైదరాబాద్ :** తెలంగాణలో దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ.. కేసీఆర్‌పాలనను మరపించేలా పాలన సాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈమేరకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. అయితే ఇంకా చాలా హామీలు మిగిలే ఉన్నాయి. అమలు చేసినవాటికన్నా పెండింగ్‌లో ఉన్నవే ఎక్కువగా ఉన్నాయి. దీంతో హస్తం పార్టీకి ఆశించిన మైలేజీ రావడం లేదు. వాస్తవానికి రుణమా ఫీ, కొత్త రేషన్‌కార్డుల జారీతో మంచి మైలేజీ వస్తుందని హస్తం నేతలు భావించారు. కానీ, ప్రచారంలో పార్టీ నేతలే వెనుకబడుతున్నారు. అంతర్గత కుమ్ములాటలు, అలకల కారణంగా చేసిన పని చెప్పుకోలేకపోతున్నామని హస్తం నేతలు భావిస్తున్నారు. కలిసి కట్టుగా ప్రభుత్వ చేసే పనులను ప్రజలకు చెప్పాలని పెద్దలు కోరుతున్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఇదే పనిచేస్తున్నారు. అయినా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో నేతలు విఫలం అవుతున్నారు.మరోవైపు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్‌పై విపక్షాలు బలంగా వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ అనేక వియాల్లో కాంగ్రెస్ పాలనను తప్పు పడుతున్నాయి. హామీలు అమలు చేయలేదని ఎత్తి చూపుతున్నాయి.సీఎంఢిల్లీ నెలనెలా ఢిల్లీకి వెళ్లడాన్ని హైలెట్ చేస్తున్నాయి. సోషల్ మీడియా ప్రభావంతో ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్న భావనలోనే ఉంటున్నారు. ప్రతిపక్షాల సోషల్ ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో హస్తం పార్టీ సోషల్ మీడియా విఫలమవుతోంది. మరోవైపు పథకాలను కూడా సోషల్ మీడియా వేదికగా పెద్దగా ప్రచారం చేసుకోవడం లేదు. మంచైనా, చెడైనా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే క్షేత్రస్థాయికిచేరుతుంది. దీనిని గుర్తించిన బీఆర్ఎస్ కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృతం చేస్తోంది. బలంగా గ్రౌండ్ లెవల్‌కు తీసుకెళ్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కొన్ని మంచి పనులు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ. ఇందులో ఫ్రీ బస్సు, రైతు రుణమాఫీ గేమ్ చేంజర్ పథకాలు. కానీ, వీటిని హస్తం నేతలు ప్రచారం చేసుకోవడం లో విఫలమయ్యారు. దీనికి ప్రధాన కారణం నాయకత్వ లోపం, వ్యూహాత్మక తప్పిదం. ఉచిత ప్రయాణంతో నెలకు సుమారు రూ.3 కోట్ల రూపాయలు మహిళలకు మిగులుతున్నాయి. దీనిని ప్రచారం చేసుకోవడం లేదు. క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం లేదు. ఇక రుణమాఫీతో రైతులకు లక్షల మంది రైతులకు కోట్ల రూపాయల లబ్ధి కలిగింది. కానీ దీనిని కూడా సరిగా ప్రచారం చేసుకోలేకపోయింది. రూ.500 సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కారణంగా కూడా పేద, మధ్య తరగతి ప్రజలకు భారీగా లబ్ధి కలుగుతోంది. దీనిని లెక్కలతో సహా వివరించడంలో పాలకులు విఫలమవుతున్నారు. ఈ కారణంగా కాంగ్రెస్ పార్టీ వెనుకబడిపోయింది. ఇదిలా ఉంటే టీపీసీసీ రాష్ట్రంలో క్యాడర్‌ను యాక్టివ్ చేయడంలో విఫలమవుతోంది. బీఆర్ఎస్ ఏ కార్యక్రమం చేసిన క్షేత్రస్థాయిలో సంబురాలు నిర్వహించేది. ఇప్పటికీ ప్రతిపక్షంగా కూడా అదే చేస్తోంది. కానీ, కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ఎమ్మెల్యేలు, టీపీసీసీ కూడా ఈమేరకు యాక్టివ్ చేయడం లేదు. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో జాప్యం కూడా క్యాడర్‌లో నిస్తేజానికి కారణం. మరోవైపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం కారణంగా కూడా కేడర్ యాక్టివ్‌గా లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా టీపీసీసీ చీఫ్, సీఎం మైలేజీ రావడంలో ఎక్కడ లోపం జరుగుతుందో గుర్తిస్తారా లేదా

# రేవంత్‌వి దొంగ మాటలు

-మొదటిపేజీ తరువాయి

12 కాలాల పాటు 73 వేల కోట్లు రైతుల అకౌంట్‌లలో వేసిన ఘనుడు కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రేవంత్ దొంగ మాటలు.. మోసం మాటలు చెప్పి మొండి చెయ్యి చూపారని మండిపడ్డారు. సోనియాగాంధీ జన్మదినం రోజు వరకు రుణమాఫీ అన్నారని.. రెండు జన్మదిన వేడుకలు అయిపోయాయన్నారు. 35 సార్లు ఢిల్లీ వెళ్లారని..35 పైసలు కూడా తెలంగాణకు తీసుకురాలేదని దుయ్యబట్టారు. రైతుల కుటుంబాలవి.. రేపో మాపో పుస్తెల తాడు బ్యాంక్ వాళ్ళు తీసుకుపోతారన్నారు. రైతుకు కులం మతం ఉండదన్నారు. 70 లక్షల రైతులకు బీఆర్ఎస్ రైతు బంధు వేశారని.. 73 వేల కోట్ల రూపాయలు అకౌంట్స్‌లో కేసీఆర్ వేశారని తెలిపారు. ప్రజలు మోసం చేస్తేనే నమ్ముతారని రేవంత్ రెడ్డి అన్నారన్నారు. ముఖ్యమంత్రి ఇన్ని తిట్లు తినంగా తానెప్పుడూ చూడలేదన్నారు.

బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 430 మంది రైతులు రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. పేద పిల్లలు ఉన్నత చదువులు చదవాలని గురుకులాలు పెడితే.. రేవంత్‌కు వాటిని నడపడం చాత కావడం లేదన్నారు. అన్ని వర్గాల



వారు ఈ దరిద్రపు పాలనలో విసిగి ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఇపుడు లోకల్ బాడీ ఎన్నికలు వస్తున్నాయి కనుక రైతు భరోసా అని మోసం చేస్తున్నారన్నారు. రేవంత్ ఎకరాకు 17 వేల రూపాయల చొప్పున బాకీ ఉన్నారని.. కానీ ఈసారి మోసపోతే ఇక బాగు చేసే వారు ఉండరన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇంటికి వస్తే నిలదీయాలని అన్నారు. గతంలో రేవంత్ కుటుంబానికి 500 ఎకరాలు ఉండేవని.. ఇపుడు మరో 1000 ఎకరాలు చేసుకున్నారని విమర్శించారు. రేవంత్‌కు రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టదన్నారు. రుణమాఫీకి పైసలు లేవని.. పాల రైతులకు పైసలు లేవని కానీ మాటలు మాత్రం కోటలు దాటుతాయని దుయ్యబట్టారు. ఇక్కడ లంకె బిందెలు లేవని రేవంత్ అంటున్నారని.. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారో అందరికీ తెలుసన్నారు. రేవంత్ పతనం ఆయన అత్తగారి ఊరైన కల్వకుర్తి నుంచి ప్రారంభంకావాలని కేటీఆర్ పేర్కొన్నారు.

**రేవంత్‌వి దొంగ మాటలు: రైతుదీక్షలో కేటీఆర్**

సీఎం రేవంత్ ఏ ఒక్క హామీనైనా అమలు చేశారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మంగళవారం(ఫిబ్రవరి 18) అమన్‌గల్‌లో జరిగిన రైతుదీక్షలో కేటీఆర్ మాట్లాడారు.‘సీఎం రేవంత్ 420 హామీలు ఇచ్చారు. రైతుబంధు, రుణమాఫీ ఎవరికైనా వచ్చాయా. తులం బంగారం వచ్చిందా. ఏదీ రాలేదు. దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ కొడంగల్‌కు, తల్లి గారి ఊరికి, అత్తగారి ఊరికి ఎవరికీ ఏమీ చేయలేదు. 42 శాతం రిజర్వేషన్‌లని చెప్పి బీసీలను మోసం చేసిండు. రైతులను మోసం చేసిండు. అరచేతిలో ?స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చాడు. సన్యాసి రేవంత్‌కు పాలన చేతనైతలేదు ’అని కేటీఆర్ ఫైరయ్యారు

# సైబర్ సేఫ్టీలో తెలంగాణ ముందుండాలి

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఎి సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది. మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాలి. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్. పూర్తి స్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. మేం గత ఏడాది 7 కొత్త ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ప్రారంభించామని అన్నారు. ఈ సౌకర్యాలను ఏర్పాటు చేసిన డీజీపీ, సైబర్ బ్యూరో డైరెక్టర్ని ఈ సందర్భంగా నేను అభినందిస్తున్నా. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు సీఎస్బీ బృందాన్ని అభినందిస్తున్నా.

తెలంగాణను సైబర్ సేఫ్ స్టేట్ గా మార్చేందుకు మనమంతా కలిసి పని చేద్దామని అన్నారు. నేరాల విధానం వేగంగా మారుతోంది. సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కో వడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి . సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది . కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలో పేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అయన అన్నారు.

## ‘కేసీఆర్ హీరో అయితే ఎందుకు గెలవలేదు’

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం కులగణన వందశాతం సరిగా చేసిందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం(ఫిబ్రవరి 18) మీడియాతో సుఖేందర్‌రెడ్డి చిట్‌చాట్ నిర్వహించారు.‘అసలు కులగణ మీద బీసీల జనాభాపై లెక్క ఎక్కడ ఉంది. దేశంలోనే ఇదే మొదటిసారి కదా బీసీ కులగణ చేసింది. సమగ్ర కుటుంబ సర్వే అఫీషియల్ రికార్డు లేదు.అసెంబ్లీలో పెడితే రికార్డులో ఉండేది. ప్రజలతో మమేకమైన వాడే నాయకుడు అవుతాడు.కులం,మతం తో సంబంధం ఉండదు.బీజేపీ బీసీ కులగణకు వ్యతిరేకమని అందరికి తెలిసిందే. రాజకీయం,ప్రభుత్వ సంస్థలు ఇతర వ్యవస్థలపై సైతం నమ్మకం తగ్గుతుంది.ఉచితాలపై ఒక కఠినమైన చట్టం రావాల్సిందే. రాష్ట్ర బడ్జెట్‌ను బట్టి పథకాలు ఉండాలి.ఈ ప్రభుత్వ పాలన పర్వాలేదు.కేసీఆర్ త్యాగాలు చేసింది నిజమే.తెలంగాణ ఉద్యమం నడిపించింది వాస్తవమే.కానీ 4కోట్ల ప్రజల హీరో అంటే.. మరి ఎన్నికల్లో 4 కోట్ల ప్రజలు ఓట్లు వేయలేదు కదా..నువ్వు నేను కోరుకుంటే ఎన్నికలు రావు.ప్రభుత్వం పడిపోతుంది అంటే అది అధికారం కోల్పోయిన బాధలో మాట్లాడుతున్నారని ప్రజలు అనుకుంటారు’అని సుఖేందర్‌రెడ్డి అన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, TGMSIDC డివిజన్, మహబూబ్ నగర్,
తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు & మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ
ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ప్రాంగణంలో, మహబూబ్ నగర్. మెయిల్ ఐడి: eetgmsidcmbnr@gmail.com
షార్ట్ టెండర్ నోటీసు నం. 13/EE/TGMSIDC/Divn/MBNR/e-Proc.tenders/2024-25 తేది: 17.02.2025
మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్ వద్ద ఉన్న పాత సెంట్రల్ మెడిసిన్ స్టోర్ కోసం “మరమ్మత్తు కాని ఎయిర్ కండిషనర్ల స్థానంలో కొత్త రిఫ్రిజిరేషన్ యూనిట్లను అందించడం” కోసం www.tender.telangana.gov.in/ plotform ద్వారా టెండర్లు ఆహ్వానించబడ్డాయి.
గమనిక: టెండర్ నియమాలు మరియు నిబంధనల యొక్క పూర్తి వివరాలు మరియు అర్హత ప్రమాణాలను పైన పేర్కొన్న వెబ్‌సైట్ http:/www.tender.telangana.gov.in లో పొందవచ్చు.
DIPR R.O. No. : 10381-PP/CL/ADVT/1/2024-25 Date: 18-02-2025
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్

భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేశ్ కుమార్, ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి రెండు గెజిట్ నోటిఫికేషన్లు వేర్వేరుగా విడుదలయ్యాయి. ఎన్నికల కమిషనర్ల నియామకంపై తీసుకొచ్చిన కొత్త చట్టం ప్రకారం నియమితులైన తొలి సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ నిలిచారు. ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా ఉన్న రాజీవ్ కుమార్ పదవీకాలం ఫిబ్రవరి 18తో ముగియనుండటం వల్ల నూతన సీఈసీని ఎంపిక చేశారు. అంతకుముందు ఇదే అంశంపై సమావేశమైన ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ తదుపరి సీఈసీ పేరును ఎంపిక చేసి రాష్ట్రపతికి సిఫార్సు చేసింది. రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఆ వెంటనే అధికారిక ప్రకటనలు విడుదలయ్యాయి. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి 2023లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం చేపట్టిన తొలి ఎంపికలు ఇవి. ప్రస్తుతం ఎన్నికల కమిషనర్?గా జ్ఞానేశ్ సీఈసీగా బాధ్యతలు చేపట్టనున్నందున ఆయన స్థానంలో ఈసీగా వివేక్ జోషిని ఎంపిక చేశారు. సుఖ్‌బీర్ సింగ్ సంధు ఇప్పటికే మరో ఈసీగా ఉన్నారు.

**ఎవరీ జ్ఞానేశ్, జోషి**

26వ ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా నియమితులైన జ్ఞానేశ్‌కుమార్ కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. గతేడాది మార్చిలో ఎన్నికల కమిషనర్ (ఈసీ)గా నియమితులయ్యారు. 2019లో కేంద్ర ప్రభుత్వం అధికరణం 370 రద్దు కోసం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును రూపొందించడంలో జ్ఞానేశ్ కుమార్ కీలక పాత్ర వహించారు. కేంద్ర హోంశాఖలో అప్పుడు ఆయన సంయుక్త కార్యదర్శి (కశ్మీర్ డివిజన్). ఆ తర్వాత సహకార శాఖ కార్యదర్శిగా 2024 జనవరిలో పదవీ విరమణ చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సన్నిహిత సంబంధాలు ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. జ్ఞానేశ్ సీఈసీగా 2029 జనవరి 26వ తేదీ వరకు కొనసాగుతారు. ఆయన పర్యవేక్షణలోనే ఈ ఏడాది చివరిలో బిహార్, వచ్చే ఏడాదిలో తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. హరియాణా క్యాడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి వివేక్ జోషి. ప్రస్తుతం హరియాణా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు నడపండి

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి నేపథ్యంలో శివాలయాలకు భక్తులు భారీగా తరలివస్తారు. వేములవాడ, కీసర వంటి పుణ్యక్షేత్రాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రోజు హైదరాబాద్‌లోని తన నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధికంగా తరలి వచ్చే వేములవాడ, శ్రీశైలం, ఏడుపాయల, కీసర, పాలకుర్తి దేవాలయాలకు ప్రత్యేక బస్సులను నడపాలని ఆదేశించారు. బస్టాండ్‌ల వద్ద రద్దీ ఎక్కువగా ఉంటే అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలిస్తోంది:

-మొదటిపేజీ తరువాయి

నిర్వహణపై ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించడానికి టెలిమెట్రీని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. 55 కిలోమీటర్ల పొడువునా చేపడుతున్న మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నిధులివ్వాలని కోరారు. గంగా, యమునా పునరుద్ధరణ తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలను తరలించే పనులకు రూ.6 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి ఎన్డీఎస్ఏ విచారణ నివేదిక త్వరగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన కార్యాచరణ సూచించాలని కోరారు.

## కుంభమేళాలో 55 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు

మంగళవారం సాయంత్రం నాటికి ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో 55 కోట్ల భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా కొనసాగుతోన్న కుంభమేళాకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమంలో ఇంత భారీగా జనం పాల్గొనలేదని యూపీ ప్రభుత్వం తెలిపింది. దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున సామాన్యులు, ప్రముఖులు తరలి వచ్చి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నట్లు తెలిపింది. దేశంలోని 110 కోట్ల మంది సనాతనుల్లో దాదాపు సగం మంది పవిత్ర గంగానదిలో స్నానమాచరించారని తెలిపింది. ఈ రోజు సాయంత్రానికి 55 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానమాచరించారని, ఫిబ్రవరి 26 నాటికి ఈ సంఖ్య 60 కోట్లు దాటే అవకాశముందని అంచనా వేశారు. ఫిబ్రవరి 14 నాటికే 50 కోట్ల మార్కును అధిగమించి ఈరోజు 55 కోట్లకు చేరుకుంది. జనవరి 29న మౌని అమావాస్య రోజు దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చారు.

## ఏపీలోని యూనివర్శిటీలకు వీసీల నియామకం

-మొదటిపేజీ తరువాయి

వీసీల వివరాలు ఇలా..

హెచ్.సుదర్శనరావు (అనంతపురం జేఎన్‌టీయూ), వెంకట బసవరావు ( రాయలసీమ వర్సిటీ), ఉమా (పద్మావతి మహిళా యూనివర్సిటీ), కె.రాంజీ (కృష్ణా యూనివర్శిటీ, మచిలీపట్నం), ప్రసన్న శ్రీ ( ఆదికవి నన్నయ యూనివర్సిటీ), అల్లం శ్రీనివాసరావు ( విక్రమ సింహపురి యూనివర్సిటీ).

## 17 బ్రిడ్జిల నిర్మాణంపై సర్వే.. మరో నెలలో సర్కార్‌కు రిపోర్ట్

**హైదరాబాద్,** ఫిబ్రవరి 18: మూసీ ప్రక్షాళనకు సంబంధించి తెలంగాణ సర్కార్ మరో ముందడుగు వేసింది. మూసీ బ్రిడ్జిల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టిసారించింది. మూసీపై ఉన్న 17 బ్రిడ్జిలను మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సర్వే చేయిస్తోంది. నిజాం కాలంలో కట్టిన బ్రిడ్జిల పటిష్టతను ఇంజనీరింగ్ నిపుణులు పరిశీలిస్తున్నారు. రీబౌండ్ హ్యామర్ టెస్ట్, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్, డైనమిక్ లోడ్ టెస్టింగ్‌ను సంస్థ నిర్వహిస్తోంది. నాగోల్, ఇమ్లి బండ్, ముస్లింజంగ్, నయాపూల్, పురాణాపూల్, టిప్పు ఖాన్, బాపూఘాట్, అత్తాపూర్, చాదర్ఘాట్, గోల్నాక, సాలార్జంగ్ ప్రాంతాల్లో నిర్మించిన బ్రిడ్జిలను సంస్థ ప్రతినిధులు పరిశీస్తున్నారు. బ్రిడ్జిల పటిష్టతపై మరో నెలలో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనున్నారు. చాధర్ ఘాట్ బ్రిడ్జి హైట్ పెంచాలని నివేదికను సిద్ధం చేసింది సంస్థ.

## నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మిత తనిఖీ




**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజున నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాత గదిలో ఉన్న భూ ధస్త్రాల రికార్డులను తనిఖీ చేసి సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించారు. కార్యాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జానకి కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థులకు పౌష్టికాహారం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**లక్ష్మణచాంద, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** మండలంలోని కాశిగూడ పాఠశాల, అంగన్వాడి సెంటర్ ను మంగళవారం రోజున ఎంపీడీవో రాధా రాథోడ్ పరిశీలించారు. అంగన్వాడి సెంటర్ లో ఉన్న చిన్నారులకు పౌష్టికాహారం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అలాగే సెంటర్లలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని అంగన్వాడీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నసిరుద్దీన్ పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## నేడుచత్రపతి శివాజీ జయంతి

**భారత జాతి ముద్దుబిడ్డ వీరత్వం పరాక్రమానికి ప్రతికగా భావించే చత్రపతి శివాజీ మహారాజ్ నేడు జయంతి**



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19:** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ గా ఖ్యాతి పొందిన శివాజీ రాజే బోంస్లె ఫిబ్రవరి 19,1627(1) ఏప్రిల్ 3,1680) పశ్చిమ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించాడు తెలుగు సంవత్సరం 1647 సంవత్సరం, హిందూ నేల జ్యష్ట శుద్ధ త్రయోదశి నాడు చత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా హిందూ సామ్రాజ్య దివాస్ జరుపుకొనుటకు అందరూ ఆహ్వానితులే స్థలం: హనుమాన్ టెంపుల్ వద్ద కార్యక్రమం శివాజీ మహారాజ్ కి. ఉదయం 9 గంటలకు పూజ కార్యక్రమం. అనంతరం 10 గంటలకు, రక్తదాన శిబిరం ప్రారంభం జరుగును.అనంతరం. సాయంత్రం.4:00. గంటలకు శోభయాత్ర శివాజీ చౌక్ నుండి నిర్వహించబడును కాబట్టి సమస్త హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయగలరని ఒక ప్రకటనలో తెలిపారు

## 20న కాగజ్నగర్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయండి.



ఎమ్మెల్సీ దండే విట్టల్.


**బెజ్జూర్ ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ఈ నెల 20న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ తెలిపారు. మంగళవారం బెజ్జూరు మండల కేంద్రానికి పుట్ట బదులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు .. కాగజ్నగర్ పట్టణంలో వినయ్ గార్డెన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఆసిఫాబాద్, సిర్పూర్ టి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై జయంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టబద్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు సౌకర్యాలు కల్పిస్తుంది మని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్, పిఎసిఎస్ఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, మాజీ జెడ్పిటిసి పందరం పుష్పలత, మాజీ సర్పంచ్లు కడప విశ్వేశ్వరరావు, ఉ మ్మరి లింగయ్య, కాంగ్రెస్ నాయకులు సిరిపురం సదాశివ్, సామల రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి.

**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 18 ( ప్రజాజ్యోతి ):**వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి త్రాగునీరు, విద్యుత్ వినియోగం, రైతు భరోసా, ఆహార భద్రత కార్డుల పరిశీలన, రబీ సీజన్ సాగు నీరు, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, రానున్న వేసవిలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలందరికీ నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులందరూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. కలెక్టరేట్ సమావేశం



మందిరం నుంచి ఈవీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ



రూపొందిస్తున్నామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలను కలెక్టర్ సిఎస్ కు వివరించారు. ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ఆర్బిఎస్కె బృందాల ద్వారా ఆరోగ్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు ప్రత్యేక ఆహారం మందులు తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వసతి గృహ విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలుపరుస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను ఈ సందర్భంగా సిఎస్ అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్, డిపివో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ సందీప్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**జైనూర్ ఫిబ్రవరి 18,(ప్రజా జ్యోతి) :** కొముురం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనురు మండల్ కేంద్రంలోని దుబ్బగూడా గ్రామంలో రానున్న వేసవికలంలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా కార్యచరణ రూపొందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలం దుబ్బగూడ గ్రామపంచాయతీలో పర్యటించి మిషన్ భగీరథ నీటి నాణ్యత, త్రాగునీటి కొరకు తీసుకోవలసిన చర్యలపై పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా కార్యచరణ రూపొందించి ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటిని అందించాలని, ఈ నేపథ్యంలో నీటి ట్యాంకుల శుభ్రత, పైప్ లైన్ల మరమ్మత్తులను వేగవంతం చేసి లీకేజీ సమస్య లేకుండా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత,





త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి భాగ్యరెడ్డి వర్మ




**వాంకిడి, ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి ):** కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి అణగారిన వర్గాలకు ఆత్మస్థైర్యం నింపడానికి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో అనేక సంఘ సేవ కార్యక్రమాలను నిర్వహించిన అణగారి నా వర్గాల ఆశజ్యోతి భాగ్యరెడ్డి వర్మ అని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహూల్కర్ అన్నారు మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని బుద్ధ విహార్లో నిర్వహించిన భాగ్యరెడ్డి వర్మ 86వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడాలి. హైదరాబాద్ కేంద్రంగా కుల నిర్మూలన కార్యక్రమాలను నిర్వహిస్తూ కనగారిన ప్రజలల్లో ధైర్యాన్ని నింపారని, కుల వివక్షను దృష్టిలో పెట్టుకొని 1915లో బుద్ధ పూర్ణిమ రోజు బౌద్ధమతం స్వీకరించాలని ఆయన అన్నారు. 22 మే 1888 న జన్మించిన అతను 18 ఫిబ్రవరి 1939 లో కేవల 51 సంవత్సరాలకే క్షయ వ్యాధితో మరణించాడని,అతని సేవలను గుర్తించిన ప్రభుత్వం పాఠ్యా పుస్తకాల్లో చేర్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ సమాజ్ అధ్యక్షులు విలాస్ కొంబ్రాగడే, మనోజ్ ఉప్రే,యేష్పాల్ ఉప్రే, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, కిరణ్,రాంటెకె శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీజేపీ పార్టీ మండల ఆద్యుక్షుడు మెశ్రం జ్ఞానేశ్వర్



**జైనూర్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** జైనూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ తరుపున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బీజేపీ పార్టీ మండల ఆద్యుక్షుడు మేశ్రం జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు అనంతరం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ విద్య ఉపాధి సంక్షేమం కొరకు అన్ని విధాలుగా బీజేపీ పార్టీ ముందుకు వస్తుంది ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ కరీంనగర్ బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అంజి రెడ్డి గారికి మీదటి ప్రాధాన్యత ఇచ్చి మీ అమూల్యమైన ఓటు వేసి గెల్పించాలి ఆయన కోరారు వారితో పాటు బిజెవైఎం ఆద్యుక్షుడు ఆత్రం అర్జున్ మడవి నాగోరావు గెడం నగేష్ కుంరా దేవరావు దౌలత్ తదితరులు ఉన్నారు

## వాంకిడి మండల కేంద్రం లో నేడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు



**వాంకిడి, ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి ) :** కొమురం భీమా ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ కు ఆహ్వాన పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు ఈ కార్యక్రమం లో టౌన్ అధ్యక్షులు అనిల్ ఓబీవీ సెల్ అధ్యక్షులు గణేష్, ఈ కార్యక్రమం అరే సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామకృష్ణ పరమహంస స్మరణలో సాయి భోజన్





గర్భిణులకు, బాలింతలకు, దయాలసిస్ పేషెంట్లకు అన్నదానం

బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి) :** భక్తి మార్గాన్ని చూపించి, జీవన సత్యాన్ని బోధించి, మానవ జీవన పరమార్థాన్ని సాధించిన శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, దయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదర్శప్రాయుడు.. రామకృష్ణ పరమహంస...ప్రపంచ మానవాళికి ఆధ్యాత్మికతను బోధించిన, మానవత్వాన్ని అలవర్చిన శ్రీ రామకృష్ణ పరమహంస సర్వ మానవాళికి ఆదర్శప్రాయుడని బయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. ఇలాంటి మహనీయుల ఆలోచన విధానాలను మనమంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇలాంటి మహనీయుని పేరిట అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అన్నారు.

అన్నదానం చేద్దాం.. కలిసిరండి..ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు ,జేరిపోతుల చంద్రకళ,సేవకులు ఈగురపు భాస్కర్, ఆర్.ఎం.పి డాక్టర్ పేరం రమేష్ పోతరాజుల తిరుపతి, ఆరెల్లి కుమార్, ఎస్ డి జిలాని, కాడపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## ఛత్రపతి శివాజీ జయంతి శోభయాత్రను విజయవంతం చేయండి....

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి) :** చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9:45 నిమిషములకు చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా తాండూర్ బస్టాండ్ ఏరియాలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నుండి బైక్ ర్యాలీతో శోభయాత్ర నిర్వహించడం జరుగుతుంది కావున ఈ



కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పెద్దలు యువకులు హిందూసోదరులు బంధు మిత్రులందరు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఛత్రపతి శివాజీ తాండూరు మండల ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు





**-లట్టుపల్లి లో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ**
**-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

**నాగర్కర్నూల్, ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు,ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తాడూరు మండలం లట్టుపల్లి గ్రామంలో మొదటి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసి పనులు ప్రారంభిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని ఇవ్వకుండా మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని,మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా ఇస్తామన్నారు.మొదటగా లట్టు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేయడం సంతోశంగా ఉందన్నారు.అనంతరం పొల్మూరు గ్రామంలో 5 లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్డుకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.అనంతరం తాడూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను ప్రారంభించారు.కార్యక్రమంలో మల్లయ్య, రమేష్,బుచ్చయ్య,శ్రీనివాసులు,వల్లభ రెడ్డి, రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టి భూ సర్వే చేయడం సరైంది కాదు

**రైతులకు అన్యాయం చేస్తే బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరిక**





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్రభుత్వ అధికారులు భూ సర్వే బలవంతం చేసి రైతులను ఇబ్బందులు పెట్టి రైతులకు అన్యాయం చేస్తే వారికి తరపున తమ పార్టీ పోరాటం చేస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ మండల అధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు ఏ మహిపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతులు స్పష్టం చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నివాసంలో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతులకు ముందు సమాచారం లేకుండా వారి పొలాల్లో సర్వే చేయడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు అధికారులు సర్వే చేసే ముందు రైతులకు అవగాహన కల్పించి వారికి నోటీసులు ఇచ్చి సర్వే చేయాలని వారు డిమాండ్ చేశారు. మండలంలోని కాట్రేపల్లి,ఎర్నాంగనపల్లి టేకులపల్లి,కాచువార్ గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు గత ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకున్న తమ విలువైన భూములు పోయాయని ఆందోళనలో ఉన్నారని వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఆ భూములపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతులకు భరోసా కల్పించాల్సిన ఈ ప్రభుత్వ అధికారులు పోలీసులను కాపలాగా పెట్టుకొని భూ సర్వే చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు అదేవిధంగా రైతులకు ఏ జీవో ప్రకారంగా ఎంత నష్టపరిహారం ఎకరానికి ఇస్తున్నారని విషయాన్ని ముందే అధికారులు రైతులకు చెప్పాల్సిన అవసరం ఉందని వారు కోరారు చిన్న గోపులాపూర్ దగ్గర ఉన్న పంప్ హౌస్ సామర్థ్యాన్ని పెంచి నారాయణపేట కొడంగలు ప్రాజెక్టుకు నీళ్లు తరలించాల్సిన అవసరం ఉండగా అలాంటి చర్యలు ఈ ప్రభుత్వం చేపట్టడం లేదని అనుమానాలను వారు వ్యక్తం చేశారు నిజంగా ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం ఉన్నటువంటి పంప్ హౌస్ మోటార్లను మరియు కాలువల నిర్మాణాన్ని సామర్థ్యాన్ని సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు ఈ పంప్ హౌస్ లో ఉన్న మోటార్ల సామర్థ్యాన్ని కాలువల సామర్థ్యాన్ని విస్తరించకపోతే ఎన్నో సంవత్సరాల కెళ్ళి నీళ్లు తీసుకుని సాగు చేసుకుంటున్నటువంటి సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్ కింద ఉన్న రైతులకు నష్టం జరిగే ప్రమాదంఉన్నాయని వారు తెలిపారు అంతేకాకుండా మక్తల్ నియోజకవర్గం పరిధి వరకు ఓపెన్ కెనాల్ ద్వారా నీళ్లను తీసుకువెళ్లినట్లయితే ఈ ప్రాంత రైతులకు కొంత మేలు జరుగుతుందని వారు తెలిపారు గ్రావిటీ కెనాల్ ద్వారా తీసుకువెళ్తే బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందని రైతుల పక్షాన నిలబడుతుంది అని వారు తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వే బలవంతం చేయకుండా పై విషయాలపైన పునరాలోచన చేసి ఈ ప్రాంత రైతులకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని చెప్పారు ఒకవేళ తమ వైఖరిని మార్చుకోకపోతే రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ వారికి సంపూర్ణ మద్దతు తెలిపి ఈ వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఇట్టి విలేకరుల సమావేశంలో కాట్రేపల్లి,ఎర్నాంగనపల్లి టేకులపల్లి,కాచువార్, మంథన్ గౌడ్ గ్రామాలకు చెందిన రైతులు రామకృష్ణారెడ్డి సుదర్శన్ గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి అశోక్ రెడ్డి, శ్రావణ్ కుమారు నరసింహులు కురువ మల్లేష్ మక్తల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేను మొగిలప్ప జగ్గాలి రాములు టిఆర్ఎస్ పార్టీ నాయకులు చందాపురం అశోక్ కుమార్ గౌడ్ రఘు జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**వనపర్తి, ఫిబ్రవరి18 (ప్రజాజ్యోతి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నిర్మిస్తున్న నూతన సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణం పనులను మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు.మార్కెట్ ఉపయోగం లోకి వస్తే ఎంతోమంది చిరు వ్యాపారులకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.వనపర్తి జిల్లా కేంద్రానికి, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి మధ్యలో ఉండే ఖిల్లా ఘనపురం మండల కేంద్రం అన్ని రకాల వ్యాపారాలకు నెలవుగా ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల వారికి, గిరిజనులకు ఇక్కడ వ్యాపారాలు చేసుకోవడానికి అనువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.ఖిల్లా ఘనపురం తో పాటు పెద్దమందడి, మూసాపేట్, బిజినపల్లి, భూత్పూర్, మండలాల ప్రజలు అనునిత్యం ఇక్కడికి వస్తూ ఉంటారని ఆయన అన్నారు.వ్యాపారాలకు అణువుగా ఉండే మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీఇచ్చారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రకాష్, రాజు, రమేష్, జయాకర్, లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల క్రియాశీల అమలుతోనే ప్రజలకు నిజమైన లబ్ధి కలుగుతుంది





**జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**

**గద్వాల ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో పొందిన శిక్షణ అనుభవాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ అధికారులకు సూచించారు.మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్ సి ఆర్ హెచ్ ఆర్ డి ఇనిస్టిట్యూట్ 139వ స్థాయి-డి శిక్షణా కార్యక్రమంలో భాగంగా,కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ ఆఫీసర్ల 16 మంది బృందంతో శిక్షణా కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ పథకాల క్రియాశీల అమలుతోనే ప్రజలకు నిజమైన లబ్ధి కలుగుతుందని పేర్కొన్నారు.ప్రతి పథకం లక్ష్యం,ఆచరణ విధానం,క్షేత్రస్థాయిలో దాని ప్రభావాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడమే ప్రభుత్వ పాలనలో పారదర్శకతను,సమర్థతను పెంచుతుందని అన్నారు.శిక్షణలో భాగంగా అధికారులు మల్దకల్ మండలంలోని శేషంపల్లి గ్రామం,గద్వాల మండలంలోని కొత్తపల్లి గ్రామం, ధరూర్ మండలంలోని జంపల్లి గ్రామం,కేటీ దొడ్డి మండలంలోని మైలగడ్డ గ్రామం,గద్వాల మున్సిపాలిటీ వంటి ప్రాంతాలను సందర్శించి పథకాల అమలు తీరును పరిశీలించారని, ఆయా పథకాల ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాల ఆధారంగా అర్థం చేసుకున్నారని వివరించారు.వ్యవసాయం, డి.ఆర్.డి.ఓ,మిషన్ భగీరథ,జెన్కో,జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్,స్వచ్ఛ భారత్,చేయూత పింఛన్లు తదితర ప్రభుత్వ పథకాలపై విశ్లేషణ చేపట్టారని తెలిపారు.కలెక్టర్ అధికారులను తమ అనుభవాలను పంచుకోవాలని తెలిపారు.అధికారులు పథకాల అమలు తీరును దగ్గరగా పరిశీలించడం,క్షేత్రస్థాయిలో ప్రజలకు అవి ఎలా ప్రయోజనకరంగా ఉంటాయో అర్థం చేసుకోవడం చాలా విలువైన అనుభవమైందని అన్నారు.ఈ పర్యటన భవిష్యత్తులో కొత్త విధానాలను అమలు చేయడంలో ఉపయోగపడుతుందని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని వారు అభిప్రాయపడినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ ఆఫీసర్లు, తదితరలు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు ఒకరి పరిస్థితి విషమం





**జడ్చర్ల ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** రెండు ద్విచక్ర వాహనాలు వెనుక నుండి ఒక దానికి ఒకటి ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర తీవ్ర గాయాలవగా ఒకరి పరిస్థితి విషయంగా ఉంది గాయపడిన వారిలో భార్యాభర్తలు ఉన్నారు ఈ ఘటన మిడ్జిల్ మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది తలకొండపల్లి మండలం చౌదర్పల్లి కి చెందిన బండారు శ్రీను పద్మ దంపతులు వారి కూతురితో కలిసి మాదారం గ్రామంలోని శుభకార్యానికి వెళ్లి వస్తుండగా మండల కేంద్రంలోని 167 వ జాతీయ రహదారిపై ఉన్న పాత కాటన్ మిల్ వద్ద ముందుగా వెళుతున్న ద్విచక్ర వాహనం అకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో బండారి శ్రీను ద్విచక్ర వాహనం వెనుక నుండి ఢీకొంది ఈ ఘటనలో ముందుగా వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా మారింది కాగా భార్యాభర్తలు అయిన బండారి శ్రీను. పద్మలకు తీవ్ర గాయాలవగా వారి కూతురు ఎలాంటి గాయాలు కాకుండా క్షేమంగా బయటపడింది. ఈ విషయం తెలుసుకున్న మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు ఘటన వద్దకు చేరుకొని 108 సాయంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా పరిస్థితి విషమంగా ఉన్న వ్యక్తి బండి కర్ణాటక పాసింగ్ తో ఉందని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

## దగడపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం



**చిన్నంబావి మండలం వనపర్తి జిల్లా (ప్రజా జ్యోతి)** జడ్.పి.హెచ్.ఎస్ దగడపల్లి పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు .ఒక్కరోజు ప్రధాన ఉపాధ్యాయులు మునీశ్వరి మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించడం ఎంతో సంతోషకరంగా ఉందని సంతోషాన్ని మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉందని అన్నారు. ఒక్కరోజు కలెక్టర్గా లహరి .జిల్లా విద్య శాఖ అధికారిగా పి వైష్ణవి. డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా బి భవాని. మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్గా అఖిల. మొత్తం 18 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాలను విద్యార్థులే పరిపాలించుకోవడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు .టీచర్ గోవిందు శ్రీనివాసులు. చెప్పారు.

## పెండింగ్ జీతాలు చెల్లించాలని ఎంపీడీవో కు వినతి



**అడ్డాకుల. ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి)** మూడు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని అడ్డాకుల గ్రామ పంచాయతీ వర్కర్లు మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాసులు కు వినతి పత్రం అందజేశారు. జీతాలతో పాటు సబ్బులు, నూనెలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

# ఇకపై నక్ష లో బంధీ కానున్న జడ్చర్ల మున్సిపాలిటీ

**-గృహాలు ఆస్తుల గుర్తింపు పట్టాల రూపకల్పన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నక్ష పైలెట్ సర్వే ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**-ఇళ్ళు, భవనాలు, ఇతర నిర్మాణాల పూర్తి వివరాలన్నీ జియో స్పేషియల్ సాంకేతికతతో సేకరణ**








**జడ్చర్ల : ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** సాగు భూములకు పక్కాగా ఉండే నక్ష మాదిరిగా పట్టణాలకు కూడా నక్ష రూపొందించడంకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా 152 పట్టణాల్లో నక్ష పైలెట్ సర్వే చేపట్టాయి. పట్టణాల్లో రెవెన్యూ రికార్డులను ఆధునీకరించి పక్కాగా నిర్వహించేందుకు ఇళ్లు, స్థలాల వివాదాలకు చెక్ పెట్టేందుకు నక్ష కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళవారం జడ్చర్ల పట్టణం లో బి.అర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ లో నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్ష)' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మాడర్నైజేషన్ ప్రోగ్రాం (డిఐఎల్ఆర్ఎంపీ)లో భాగంగా 'నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్ష)' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.సర్వే ఆఫ్ ఇండియా,రాష్ట్ర రెవెన్యూ,పురపాలక శాఖల ద్వారా ఈ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారుదేశవ్యాప్తంగా రెండు లక్షల వరకు జనాభా ఉన్న 152 మున్సిపాలిటీల్లో పైలట్ ప్రాజెక్టు గా మంగళవారం ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కొడంగల్,జడ్చర్ల పట్టణాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పట్టణాల్లో ఏడాదిపాటు పైలట్ ప్రాజెక్టును అమలు చేసిన తర్వాత వచ్చే ఫలితాల ఆధారంగా మార్పు, చేర్పులు చేస్తారు. ఆనంతరం దశల వారీగా మిగతా పట్టణాల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు.లైడార్ సర్వే మాదిరిగా ఇది ఉంటుందని, పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన మున్సిపాలిటీల్లో ఏడాదిపాటు పూర్తి స్థాయిలో ఈ సర్వే నిర్వహిస్తారని తెలిపారు మున్సిపాలిటిలోని ప్రతి ఇంటిని,ఖాళీ స్థలాలను,నీటి వనరులు ఏరియల్ సర్వే,క్షేత్ర సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు త్రీడీ కెమెరాలతో మ్యాపింగ్ చేస్తారని, ఇందుకోసం మూడు రకాల కెమెరాలను ఉపయోగిస్తారని వెల్లడించారు.సర్వే చేసిన తర్వాత అభ్యంతరాలు స్వీకరించి నక్ష వెబ్ సైట్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.పట్టణం నలుదిశలా విస్తరిస్తున్న నేపథ్యంలో గృహ నిర్మాణం,రవాణా,మౌలిక వసతుల,భూ రికార్డులు నవీకరణ,విపత్తుల నిర్వహణ పట్టణ ప్రణాళికల రూపకల్పన కు నక్ష ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ప్రజలు నక్ష సర్వే కార్యక్రమం లో పాలు పంచుకొని సహకరించ గలరని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ ఆస్తుల పై గొడవలు ఎక్కువగా ఉంటాయని,నక్ష సర్వే తో వీటికి పరిష్కారం లభిస్తుందని అన్నారుఇంటి యజమాని పేరు, ఆస్తి పన్ను వివరాలు, ఆస్తి విస్తీర్ణం, సర్వే నంబర్, అనుమతి తీసుకున్న నంబర్, ప్లాన్, నల్లా కనెక్షన్.. అలా సమస్త వివరాలతో సర్వే పూర్తి చేయడం జరుగుతుందని,సర్వే పూర్తి అయిన తర్వాత కార్డు రూపం లో వివరాలు అందించడం జరుగుతుందని అన్నారు పట్టణంలోని అణువణువు ఇకపై డిజిటల్ రూపంలో నిక్షిప్తం కానునున్నట్లు తెలిపారుస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూఈ సర్వే పూర్తయితే.. ఆస్తిపన్ను మదింపు పారదర్శకంగా జరుగుతుందని, స్థానిక సంస్థల ఆదాయాన్ని పెంచుకోవడానికి వీలవుతుందని వివరించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితిని బట్టి అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, భవిష్యత్తులో జీఐఎస్ మాస్టర్ ప్లాన్ల రూపకల్పన సులభతరం అవుతుందని అన్నారు.కార్యక్రమం లో డిజిటల్ స్క్రీన్ ద్వారా నక్ష కార్యక్రమాన్ని అవగాహన కలిగించారు.మధ్య ప్రదేశ్ రాష్ట్రం లో రైసెన్ లో కేంద్ర గ్రామీణాభివృద్ధి,వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్,మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ లు పాల్గొన్న నక్ష ప్రారంభ కార్యక్రమాన్ని లైవ్ లో స్క్రీన్ ద్వారా వీక్షించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్ప లత,వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక,డి టి సి పి అదనపు డైరెక్టర్ రమేష్,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.కిషన్ రావు,మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి,తహసిల్దార్ నర్సింగ రావు,కౌన్సిలర్ లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, సతీష్, కుమ్మరి రాజు, మహేష్, రమేష్, జ్యోతి, ఎంఈఓ మంజులాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కొండూరు గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి బోనమెత్తిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి.

**రాయపర్తి ,ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి. :** రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో ఎల్లమ్మ తల్లి పండుగ వేడుకలో మంగళవారం పాల్గొని గంప నెత్తిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి .వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలోని గుట్టమీద భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ పండుగలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, భక్తులతో కలిసి ఝాన్సీ రెడ్డి గంప నెత్తినెత్తుకొని అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు చేశారు. భక్తి మయమైన ఈ వేడుకల్లో వారు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూఎల్లమ్మ తల్లి అనుగ్రహం నియోజకవర్గ ప్రజలందరికీ కలగాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మనోభావాలను మరింత బలపరిచేలా ఉంటాయి అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పటిష్టంగా కొనసాగించాల్సిన బాధ్యత



మనందరిదీ. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.. అంతేకాకుండా, గ్రామ ప్రజలు, భక్తులు, యాత్రికులు పెద్ద సంఖ్యలో ఈ పండుగలో పాల్గొన్నారు. స్థానిక మహిళలు, భక్తులు గంపలతో అమ్మవారికి తమ భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తి నైవేద్యం



అర్పించారు. ఆలయ పరిసరాల్లో వివిధ భక్తి కార్యక్రమాలు, సంగీత భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి.
ఈ వేడుకలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, రాజకీయ నాయకులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవ?

# ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలి

- కష్టపడ్డ ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా..
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కొరకు కలిసికట్టుగా పని చేయాలి..
- రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్..

**రేగొండ/కొత్తపల్లిగోరి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, నా గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రోజున రేగొండ, కొత్తపల్లిగోరి మండల కేంద్రాలల్లో ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి



సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలని, కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. పాత, కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే...

రెండు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశాల కంటే ముందు ఎమ్మెల్యే రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం దేవాలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన నాణ్యతతో చేపట్టాలని సూచించారు.

# రావుల తండాలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఝాన్సీ రెడ్డి.

**రాయపర్తి మండలంలోని రావుల తండాలో దుర్గమ్మ తల్లి పండుగ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి .**

**రాయపర్తి, ఫిబ్రవరి 18,ప్రజా జ్యోతి. :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని రావుల తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర సందర్భంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు..భక్తులతో కలిసి వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేసి, గ్రామ ప్రజలతో కలిసి పండుగలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా లిఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి అనుగ్రహం మన అందరికీ లభించాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబెడతాయి. దేవతామూర్తుల పూజల ద్వారా మన మనోశాంతి పెరుగుతుంది, కుటుంబాలలో ఐక్యత, ఆనందం ఏర్పడుతుంది. గ్రామ అభివృద్ధికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. భక్తి,



భవితవ్యాన్ని కలిసి నడిపించగలిగితేనే గ్రామాలు సుసంపన్నంగా మారతాయి అని పేర్కొన్నారు..ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు..ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు, భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు..

## గబ్బెట అనిల్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.



**.10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత.**

**రాయపర్తి ,ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి.:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండలం మైలారం గ్రామనికి చెందిన గబ్బేట అనిల్ అనారోగ్యంతో తొర్రూర్ మేడి కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా, వారిని హాస్పిటల్ లో పరామర్శించి,10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి , మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ తో మాట్లాడినఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, తిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాలు పూర్తయ్యేనా?




**మంగపేట, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి ):**మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పనులు నిలిచి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండలంలోని ఏడు గ్రామాల్లో అన్ని గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు లేక స్కూల్ బిల్డింగ్, అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి.ఇలా సాగడం వలన అరకొర వసతుల వలన అటు పిల్లలకు, ఇటు గ్రామపంచాయతి సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.నూతన భవన నిర్మాణాలకు చర్యలు తీసుకున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేనితనంతో పాటు నిధుల లేమితో నిలిచిపోయాయి.ఎస్టి కాంపోనెంట్ పథకం ద్వారా ఒక్కో జీపీకి రూ.13 లక్షలు మంజూరు చేయగా,మండలంలో నర్సయిగూడెం గ్రామంలో భవనం పనులు ఇంకా ప్రారంభం కాలేదు. కొన్ని చోట్ల స్లాబ్ వేసి చేతులు దులుపుకున్నారు.మరి కొన్ని గ్రామాల్లో పక్షికంగా పూర్తి అయినవి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భవన నిర్మాణాలు పూర్యయేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## మృతునీ కుటుంబాన్ని పరామర్శించిన బి. ఆర్ .ఎస్ నాయకులు.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం నూనె క్యాన్ పంపిణీ



**రాయపర్తి ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి.:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయ పర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో మంగళవారం బి.అం .ఏస్.పార్టీ నాయకులు వంగాల యాకంత ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌం డేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పం పిణీ చేసి మునిగాల రవి కి అనారోగ్యంతో చికిత్స తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ఆర్థిక సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,స్థానిక నాయకులు అయిన సొసైటీ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు తోట నర్సింగం, వంగళ యాదగిరి, సత్యం, మాచర్ల సోనారి, తోట నందు, తోట కృష్ణ మూర్తి, సత్తూరి వెంకన్న, యాకయ్య, విజయ్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టర్ ఆవిష్కరణ



**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్–మెదక్ నియోజకవర్గ గ్రాడ్యువేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టర్ను మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఆవిష్కరించారు. మంథని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రభారీ రావుల రాజేందర్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ కి గత టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరద్యోగ భృతి ఇయ్యకుండా మభ్యపెట్టి మోసం చేశాయని ఈ రాష్ట్రం లో ప్రతిపక్ష పాత్ర పోషించాలంటే బీజేపీ గ్రాడ్యువేట్ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి మరియు,టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసన మండలి కి పంపించలని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఆకుల శ్రీధర్, పచ్చిస్ ప్రభారీలు, వంశీ, శ్రవణ్, సాగర్ల రవి, నాగుల సాయి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంద పద్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి.



**రాయపర్తి ,ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి. :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మంద పద్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించిన ఎస్ .ఆర్ . ఆర్ ఫౌండ్డేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి,స్థానిక నాయకులు అయిన స్థానిక మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య, పార్టీ ముఖ్య నాయకులు గొట్టం ప్రతాప్ రెడ్డి, పొన్నం కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ మంద శ్రీనివాస్, పార్టీ నాయకులు కొనకటి అంజయ్య, ఇంతల కుమార్, పొన్నం సతీష్, కాసోజ్ యాకమాచారి, ఎనగందుల సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు



బియ్యం నూనె క్యాన్ అందించిన ఎస్. ఆర్ .ఆర్ చైర్మన్.

**రాయపర్తి, ఫిబ్రవరి 18 ,ప్రజా జ్యోతి. :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆకారపు సోమక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఏస్.అర్.అర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించినఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి,స్థానిక నాయకులు అయిన స్థానిక మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, పార్టీ ముఖ్య నాయకులు పాలేపు శ్రీనివాస్, తాటికాయల భాస్కర్, చిప్ప శ్రీను, కందికట్ల శ్రీనివాస్, బీమని యాదగిరి, శ్రీనివాస్, కొండా భాస్కర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషమ్మ జన్మదినం సందర్భంగా కొత్తూరు దేవాలయంలో ప్రత్యేక పూజలు.



**రాయపర్తి, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి. :** కొత్తూరు శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం లో ఎర్రబెల్లి ఉషమ్మా జన్మదిన వేడుకలు.రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో మంగళవారంఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు జన్మదినం సందర్భంగాస్థానిక శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినఎస్ .ఆర్ .ఆర్. ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి,స్థానిక నాయకులు అయిన స్థానిక మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, పార్టీ ముఖ్య నాయకులు పాలేపు శ్రీనివాస్, తాటికాయల భాస్కర్, చిప్ప శ్రీను, కందికట్ల శ్రీనివాస్, బీమని యాదగిరి, శ్రీనివాస్, కొండా భాస్కర్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరం



**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్నారం సబ్ సెంటర్ నాగేపల్లి గ్రామములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆదేశాల తో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామం లో 38 మందికి వైద్య పరీక్షలు చేసి 14 మందికి రక్త నమూనాలు సేకరించి 14 మలేరియా రాపిడ్ టెస్టులు చేసి మందులు పంపిణీ చేశారు.అంటు వ్యాధుల పై అవగాహణ కల్పిస్తూ దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తల తిస్కోవాలని డాక్టర్ సుస్మిత తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ రమ్య,సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్, మండల పంచాయతీ ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య,పంచాయతీ కార్యదర్శి సురేష్, తదితరుల పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయండి

**– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**




**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో మార్చి 1, 2 తేదీల్లో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. సిపిఎం కార్యాలయంలో పిల్లాయిపల్లి గ్రామ శాఖ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంకా 40 శాతం మంది రైతాంగానికి రుణమాఫీ కాలేదని అన్నారు. రైతు భరోసా కూడా నేటికి అందరికీ అందలేదని రైతు భరోసా విషయంలో ఇంకా ఒక స్పష్టమైన వైఖరి కూడా ప్రభుత్వం దగ్గర లేదని అన్నారు. మరోపక్క గౌరెల్లి నుండి భద్రాచలం వరకు నిర్మాణం చేస్తున్న రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేటు ఇచ్చే విషయంలో ప్రభుత్వం తమ అభిప్రాయం తెలియజేయాలని అన్నారు. మార్చి ఒకటి, రెండు తేదీలలో పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను సిపిఎం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య బోధిస్తారని సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి, గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల గంగారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, అశోక్, బాతుక బిక్షపతి, కాగు నర్సింహ, కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కోడ్ ఉల్లంగించిన జగదీష్ రెడ్డి, భాస్కరరావు పై చర్యలు చేపట్టాలి...!

**– యూత్ కాంగ్రెస్ నాయకుడు సిద్దూ**



**దామరచర్ల, ఫిబ్రవరి 18,( ప్రజాజ్యోతి ):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలవుతున్నప్పటికీ ప్రభుత్వ రంగ సంస్థలైన వై టి పి ఎస్ వద్ద పార్టీ అధినేత కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులపై ఈసీ చర్యలు చేపట్టాలని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ధనావత్ సిద్దు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాగార్జునసాగర్,( శ్రీశైలం లాంటి భారీ ప్రాజెక్టులకు కట్టిన ఘనత ఉన్నదని తామెప్పుడు వాటి వద్ద తమ అధినాయకుల బర్త్డేలు నిర్వహించలేదని అన్నారు. ప్రమాదవశాత్తు బూడిద పడి కార్మికులు గాయాలపాలైతే పలకరించని నాయకులు, బర్త్డే వేడుకలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. యాదాద్రి ప్లాంట్ జీవో తెచ్చిన నాయకులే ఆ జీవో కి వ్యతిరేకంగా మాట్లాడటం వారి నైజానికి నిదర్శనం అన్నారు. ప్లాంట్లో మెటీరియల్స్ దొంగతనం చేసి కోట్ల రూపాయల ప్రభుత్వ ఖజానాకు గుండ్లు కొట్టిన దొంగలకు ఆనాడు మీరు సహకరించారని, మా నాయకులు ఆ దొంగలను పట్టి శిక్షించి ప్లాంటుకి రక్షణ కవచంగా ఉన్నారని అన్నారు. సి ఎస్ ఆర్ నిధులు వస్తే మా సర్పంచులను పనులు చేయకుండా అభివృద్ధిని అడ్డుకున్నది మీరు కాదా అంటూ విమర్శించారు. భూముల పేరిట కోట్ల రూపాయల దండుకున్న మీ వ్యవహారాన్ని అంతా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వెలికి తీస్తామని అన్నారు. మీలాగా తాము మాటలు చెప్పలేదని ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు సిద్ధం చేసి ఉంచామని, ఎన్నికల సంఘం ఆమోదం లభించగానే ఆ ప్రక్రియ మొదలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు బంటు కిరణ్,చల్లా అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలం వేణు, పవన్ నాయక్, కోటిరెడ్డి,శివ నాయక్, సురేష్, మంగ్త, కోటయ్య,నెహ్రూ నాగు,శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**అవసరమైతే వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలి**

**ఓవర్ హెడ్, మంచినీటి ట్యాంకులన్నింటిని శుభ్రం చేయాలి**

**వీధి దీపాల ద్వారా విద్యుత్ ఆదా చేసేందుకు చర్యలు తీసుకోవాలి**

**సాధ్యమైనంతవరకు తక్కువ విద్యుత్తును వినియోగించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, విద్యుత్ , పారిశుద్ధ్యం, తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వేసవికాలం ప్రారంభమైనందున ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని వార్డ్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని చెప్పారు. గత ఏడాది మంచినీటి డిమాండ్ ఆధారంగా ఈ సంవత్సరం సైతం తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, మంచినీటి ట్యాంకులన్నింటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయాలని తెలిపారు. నల్గొండ మున్సిపల్ శివారు కాలనీలలో సైతం తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల తాగునీటికి ఇబ్బంది ఏర్పడితే వెంటనే వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా కు ఎక్కడైన విద్యుత్ సమస్య ఉంటే తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వార్డ్ ఆఫీసర్లు లేదా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు వెంటనే మున్సిపల్ కమిషనర్ కు సమాచారం అందించాలని అన్నారు. వీధి దీపాల ద్వారా విద్యుత్ ఆదా చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన సమయంలో మాత్రమే వీధి దీపాలు వినియోగించాలని, సాధ్యమైనంతవరకు తక్కువ విద్యుత్తును వినియోగించాలని చెప్పారు. వనమహోత్సవం కింద నాటిన మొక్కలు వేసవిలో ఎండల కారణంగా చనిపోయేందుకు ఆస్కారం ఉందని, అలా కాకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా చెట్లకు నీరు పోయాలని అన్నారు. మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా పారిశుధ్యం తదితర విషయాలలో వార్డు అధికారులు అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు సమస్య ఉన్నట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇటీవల వీఆర్వోల నుండి వార్డ్ ఆఫీసర్లు గా నియమించిన సిబ్బంది వారి పని విధానాన్ని తెలుసుకోవాలని కోరారు. నల్గొండ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పురోగతిని ఆమె సమీక్షిస్తూ సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శానిటేషన్, తడి చెత్త, పొడి చెత్త, చెత్త సేకరణ, వర్మి కంపోస్ట్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈ ఈ రాములు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, విద్యుత్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోమటి రెడ్డి ప్రతీక రెడ్డి జూనియర్ కళాశాల వెనక వైపున ఉన్న అక్క చెలిమ గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను, మర్రిగూడ బై పాస్ లో ఎం ఎన్ ఆర్ గార్డెన్ శనేశ్వర గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను, మునుగోడు రోడ్డులో స్వర్గపురి హిందూపూర్ వైకుంఠ దామాన్ని పరిశీలించారు.

# వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ






**నల్లగొండ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ) :**తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు కాచం సత్యనారాయణ జన్మదినము సందర్భంగా సోమవారం బెస్ట్ సేవా సోసైటి ఆద్వర్యంలోచందనపల్లి లో గల శ్రీ సేవా చారిటేబుల్ ట్రస్ట్ వృద్ధుల ఆశ్రమం లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు వృద్ధుల చేత కేక్ కట్ చేసి కాచం సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవిస్తూ సమాజ సేవలో ముందుండాలని మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్క ఈశ్వరయ్య మాట్లాడుతూ కాచం సత్యనారాయణ మలిదశ తెలంగాణ ఉద్యమంలో అనేకసార్లు లాఠీ దెబ్బలు తిని జైలు కు వెళ్లి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ సందర్భంగా బుక్కా ఈశ్వరయ్య కు ట్రస్ట్ నిర్వాహకులు రవి కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి కలిసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ మంగళవారం హైదరాబాదులోని జూబ్లిహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కలిశారు. జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి తో చర్చించారు. వారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

# నకిరేకల్ లో ఆగిన ఎమ్మెల్సీ కవిత



**నకిరేకల్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దురాజ్ పిల్లి పెద్దగట్టు జాతర కు మంగళవారం జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెళ్తూ మార్గమధ్యలో నకిరేకల్ బైపాస్ లో ఆగి కార్యకర్తలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ లక్ష్మి దంపతులు బొకే అందజేసి శాలువతో సత్కరించారు. ఆమే వెంట మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. దూదిమెట్ల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ యస్ పార్టీ టౌన్ అధ్యక్షులు యల్లపు రెడ్డి సైదిరెడ్డి, నాయకులు గాదె శివ, పెండం సంతోష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న సభ్యులకు సంఘం అండగా ఉంటుంది



**మస్తాన్ మృతి బాధాకరం**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి):** ఆపదలో ఉన్న పండ్ల వ్యాపారస్తుల సంఘ సభ్యులను ఆదుకోవడానికి సంఘం అండగా ఉంటుందని ఆ సంఘ గౌరవ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలో పండ్ల పండ్ల వ్యాపారస్తుడు మస్తాన్ అనారోగ్యంతో వారి నివాసంలో మృతి చెందాడు. కాగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి మస్తాన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సంఘ అధ్యక్షులు షేక్ షమీఉల్లా, ఇస్మాయిల్, సుభాని, జానీ మియా, సున్ని, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా దేవాలయాల వద్ద ఏర్పాట్లు చేయాలి



**భువనగిరి,ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి) :** ఈ నెల 26 న మహాశివరాత్రి పర్వదినం కావడంతో జిల్లాలో ఉన్న ,దేవాలయలో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఎండోమెంట్, అధీనంలో ఉన్న ఆలయాలే,కాకుండా ప్రతి గ్రామం మండలం పట్టణం లో ఉన్న,మహాశివరాత్రి ఉత్సవాలు,నిర్వహించే ప్రతి ఆలయంలో ప్రభుత్వం నుండి విధిగా బారీకేడ్లు విద్యుదీకరణ మంచి నీటి,వసతి గతంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నప్పుడు ఏ విధంగా నైతే చేశారో అలాగే ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని భక్తులకు వసతులు కల్పిం చాలని,సనాతన దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో జిల్లా ఏఓ జగన్ కు వినతిపత్రం,సమర్పించారు. ఇట్టి వినతి పత్రం సమర్పించిన వారిలో ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం,శ్రీశైలం మాజీ ఎం పి టి సి మచ్చ నర్సింహ గౌడ్ కుంచం రాజు పల్లెర్ల విజయ్ సిద్దిరాజు శ్రీనివాస్ రామకృష్ణ లు ఉన్నారు,వారితో ఏ ఏ ఓ జగన్ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ ఉన్నందున సాధ్యమైనంత వరకు ఎక్కడ లోటుపాట్లు లేకుండా చూస్తామని భక్తుల విషయంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతామని అన్నారు.

# సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి



**నాంపల్లి,ఫిబ్రవరి,18(ప్రజా జ్యోతి):**తెలంగాణ ప్రాంత ఉపా ధ్యాయ సంఘం బలపరిచిన నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి మద్దతుకై మంగళవారం నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. అధ్యాపక, ఉపాధ్యాయ సమస్యలు తీరాలంటే పులి సరోత్తంరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్చార్జి నాంపల్లి సతీష్, పాలగోని శ్రీకాంత్ గౌడ్, పంగ లింగస్వామి, సురేష్, పాల్గొన్నారు.

# అంధకారంలో వేణుగోపాలపురం...



**నడిగూడెం, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండలం వేణుగోపాలపురంలో గత ఐదు నెలలాలుగా వీధీ దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. రాత్రి సమయంలో వీధి దీపాలు లేక కటిక చీకటిలో ఉండాల్సి వస్తుందన్నారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం లేకుండా పొలయిందని వాపోయారు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వెంకన్న బోసు వంశీ రామకృష్ణ శ్రీను బస్వంత్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నిర్మూలనకై ఇంద్రియాలలో డ్రోన్ సేవలు



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బీబీనగర్ సహకారంతో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇంద్రియాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలో క్షయ నిర్మూలనలో భాగంగా ఐసిఎంఆర్ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా స్పూటం శాంపిల్స్ భువనగిరిలోని జిల్లా ఆసుపత్రికి పంపించడం జరిగింది. భారతదేశంలో టీబి నిర్మూలన లక్ష్యంగా దేశంలో నాలుగు రాష్ట్రాలలో ఒక్కొక్క కేంద్రంలో ఈ కార్యక్రమంను పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సేవలు మండలంలో నిర్ధారించిన ప్రణాళిక ప్రకారం అన్ని గ్రామాలలో అందుబాటులోకి త్వరలో రానున్నాయని వైద్యాధికారిని డాక్టర్ కపిల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ఎంల్ హెచ్ పి సీనియర్ టీబి సూపర్ వైజర్ శ్రీనివాసరెడ్డి ఆరోగ్య ఉప కేంద్రం ఆరోగ్య కార్యకర్తలు సునీత టి.బి నోడల్ పర్సన్ ఎంఏ బేగ్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంకోజు వెంకన్న మృతికి సంతాపం



**నకిరేకల్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** నకిరేకల్ పట్టణంలోని కోటగుర్జు బజార్ 20వ వార్డు కు చెందిన సంకోజు వెంకన్న అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు . వెంకన్న పార్థీవ దేహానికి మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించి సంతపాన్ని తెలియజేశారు. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు, గంగాధర పద్మ, బొప్పాని యాదగిరి, సమ్మెట అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సంజీవయ్య.



**నడిగూడెం ,ఫిబ్రవరి 18 ,ప్రజా జ్యోతి:**నడిగూడెం మండల కేంద్రంలో ఉపాధి కూలీలు చేస్తున్న పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాసరి సంజీవయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి పని దినాలను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వారి వెంట ఏపీవో రవీంద్ర నాయక్,ఈసీ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ పాల్గొన్నారు.

## వేసవి కాలం దృష్ట్యా మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలి





**– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ప్రతినిధి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 18. :** మంగళవారం గాంధారి మండలం పేట్ సంగం గ్రామంలో రోడ్డుకిరువైపులా ఉన్న మొక్కలకు కలెక్టర్ నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉష్ణోగ్రత పెరుగుతున్న సందర్భంలో మొక్కలకు ప్రతీ రోజూ నీళ్ళు పోయాలని, మొక్కలను సంరక్షించాలని తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలను నాటాలని తెలిపారు. షిగ్రిగేషన్ షేడ్ నిర్వహణ సక్రమంగా లేదని, ఇంటింటి తడి పొడి చెత్త సేకరణ నిర్వహించాలని, వర్మి కంపోస్టు తయారు చేయాలని తెలిపారు. చెత్తను గీతలో వేయకుండా ఇతర దూర ప్రాంతంలో వేయడం పై ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. వైకుంఠ ధామంలో మొక్కలను పెంచాలని సూచించారు. అనంతరం నర్సరీ లో మొక్కల పెంపకం ను పరిశీలించారు. ఏయే మొక్కలు పెంచుతున్నారు, అవసరం మేరకు పెంచాలని తెలిపారు. ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టు లలో విద్యార్థులచే బోర్డుపై జవాబు రాబట్టిన కలెక్టర్..పేట్ సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్ష లకు సన్నద్ధత పై హెడ్ మాస్టర్, టీచర్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉదయం 5 గంటలకే నిద్రలేవడం అలవాటు చేసుకోవాలని, ఉదయం పూట చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సబ్జెక్టు లో వారీగా రివిజన్ చేయించాలని తెలిపారు. పదవతరగతి తర్వాత ట్రిపుల్ ఐటీ చదవాలని సూచించారు. ఆ దిశగా విద్యార్థులను తయారు చేయాలని అన్నారు. అనంతరం ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ పాఠాలలోని ప్రశ్నలను అడిగి బోర్డులపై రాయించారు. విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభను కలెక్టర్ రాబట్టారు. పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి లోనుకాకుండా శ్రద్ధతో చదవాలని తెలిపారు. ఇష్టమైన, కష్టమైన సబ్జెక్టుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అర్థం కాని సిలబస్ ఉంటే టీచర్ లను అడిగి సమస్యను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. భోజనం వండే కు ముందు బియ్యం ను సరిగా కడగాలని తెలిపారు. పాఠశాలలు మిషన్ భగీరథ పైప్ లైన్ వేయాలని ఏఈఈ నీ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాంధారిలో ఇందిరా మహిళ శక్తి పథకం కింద సంచార చేపల విక్రయ వాహనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారిని లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఒ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం



**కామారెడ్డి ప్రతినిధి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 18. :** కామారెడ్డి పట్టణంలో ఓల్డ్ ఎన్ హెచ్ 7 రోడ్డుపై ఇంటర్నేషనల్ హోటల్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలలో భాగంగా, తమ వంతు సహాయంగా కామారెడ్డి పట్టణంలో ఉన్న గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యం మంగళవారం 30 వేల రూపాయలను సిసిటివి కెమెరాల ఏర్పాటుకు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస వర్మ, ఇన్చార్జ్ సంతోష్, పట్టణ ఎస్ఐలు పాల్గొనడం జరిగింది..

## రంగంపేట గ్రామంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి

**మాజీ జడ్పీటీసీ నారది మోహన్ రెడ్డి, గిరెడ్డి మహేందర్ రెడ్డి**



**రామారెడ్డి ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** రామారెడ్డి మండల జడ్పిటిసి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్ రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ శేట్కర్ నీ మర్యాదపూర్వకంగా కలిశారు. రంగంపేటలో రైల్వే స్టేషన్ నిర్మాణం కొరకు కృషి చేయాలని కోరారు. గతంలో 2019 డిసెంబర్ నెలలో అప్పటి జిఎం గజానన్ మాల్యా కి స్థానిక నాయకుడు అనీఫ్ మహమ్మద్ తోపాటు గిరెడ్డి మహేందర్ రెడ్డి ,స్థానిక నాయకులు కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి ఎంపీగా ఉన్నపుడు వారి లెటర్ తీసుకువచ్చి ఇవ్వడం జరిగింది.రంగంపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా పోసానిపేట్, గొల్లపల్లి, ఇస్రాజి వాడి, అడ్లూరు ఎల్లారెడ్డి, మర్కల్, తదితర గ్రామాల నుండి రైతులు వారు పండించినటువంటి పంటలను ఉదయం పట్టణాలకు తీసుకువెళ్లి విక్రయాలు చేసుకొని తిరుగు ప్రయాణం చేసే వీలుంటుంది. అంతేకాకుండా చదువుకునే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.గిరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రంగంపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా పరిసర గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సమస్యను పార్లమెంట్ మెంబర్ సురేష్ శెట్కర్ కి తెలుపగా వారు సానుకూలంగా స్పందించి లెటర్ ప్యాడ్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా చరవాణి ద్వారా ప్రస్తుత దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తో చరవాణిలో మాట్లాడారు. వారు కూడా సానుకూలంగా స్పందించారు అని తెలిపారు.

# ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను వెంటనే తొలగించాలి









**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్, ఫిబ్రవరి 18 : ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను గుర్తించి, తక్షణమే వాటిని తొలగించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఆయా ప్రదేశాలలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించేందుకు గాను కలెక్టర్ మంగళవారం నిజామాబాద్ నగర శివారులోని నాగారం, గుండారం ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా గుండారం గ్రామంలోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా పలు ఆక్రమణలు కలెక్టర్ గమనించారు. వెంటనే వాటిని తొలగించాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పై రెండు ప్రదేశాలలోనూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో స్థలం అందుబాటులో ఉంది, రాకపోకలకు అనువుగా రోడ్డు మార్గం అందుబాటులో ఉందా అని పరిశీలన జరిపారు. పరిసర ప్రాంతాలలో నెలకొని ఉన్న పరిస్థితుల గురించి అధ్యయనం చేశారు. సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, తహసీల్దార్ బాలరాజు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్**

**కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష**





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఫిబ్రవరి 18 : రానున్న వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి జిల్లాలో మంచి నీటి సరఫరా పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ఏడాది జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని అధికారులను అభినందించారు. ఈ ఏడాది కూడా వేసవి సీజన్ ముగిసేంత వరకు అదే స్ఫూర్తితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. బోరుబావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్ కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోరు చెడిపోయిందన్న సమాచారం అందిన వెంటనే గంటల వ్యవధిలోపు మరమ్మతులు పూర్తి చేయించి దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే పక్క జీ.పీకి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారం వారం క్రమం తప్పకుండా మండలాల్లో పర్యటిస్తూ పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ పట్టణాలతో పాటు ఆయా మండలాలకు తాగునీటిని అందించే జలాశయాల్లో సరిపడా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఈ నేపథ్యంలో అన్ని మండలాల్లో ఎంపిడిఓలు, ఎంపిఓలతో కూడిన క్లస్టర్ బృందాలు నిరంతరం నీటి సరఫరాను పర్యవేక్షించేలా చూస్తామన్నారు. నీటి ఎద్దడి నెలకొనేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. జిల్లా వ్యాప్తంగా నీటి సరఫరా సజావుగానే జరుగుతోందని, వేసవి సీజన్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతామని అన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాగు, సాగునీరు, విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి



**వీ.సీ ద్వారా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దిశానిర్దేశం**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, ఫిబ్రవరి 18 :** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కడ కూడా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి సూచించారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగంతో పాటు గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించా లన్నారు. జలాశయాలలో నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున వేసవిలో నీటి ఎద్దడి నెలకొనకుండా, లీకేజీలకు తావులేకుండా మంచినీటి సరఫరా వ్యవస్థను పటిష్టపర్చాలని సూచించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ 18005994007 ద్వారా కూడా ప్రజలు తాగునీటి సమస్య గురించి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి క్రమం తప్పకుండా సమాచారం సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. అన్ని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు మిషన్ భగీరథ జలాలను సరఫరా చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికంగా అందుబాటులో ఉన్న జల వనరులను వేసవి సీజన్ చివరలో వినియోగించుకునేందుకు వీలుంటుందని అన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, చివరి ఆవాస ప్రాంతాలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రబీ పంటలు చేతికందే వరకు సాగు నీటి వసతి కల్పించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాలలోని నిర్దేశిత ఆయకట్టుకు ఇప్పటివరకు ఎన్ని తడులు నీటిని అందించారు, ఇంకా ఎన్ని తడులు అందిస్తారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాగునీటి అక్రమ వినియోగాన్ని నిలువరించేందుకు వీలుగా పోలీసు, రెవెన్యూ అధికారులతో సమన్వయము పెంపొందించుకుని కాల్వల వెంబడి నిఘా ఉంచాలని, తద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు జలాలు అందేలా కృషి చేయాలన్నారు. సాగు, తాగునీటి పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న మార్చి, ఏప్రిల్, మే మాసాలలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నందున ముందస్తుగానే ప్రణాళికలు రూపొందించుకుని వ్యవసాయానికి, గృహావసరాలకు, పరిశ్రమలకు కోతలు లేకుండా నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని సూచించారు. రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ ఉత్పాదకత ఉన్నందున, సరఫరా లోపాలను సవరించుకుని ఆయా రంగాలకు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కాగా, సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమి కలిగి పంటలు పండిస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఆర్థిక తోడ్పాటును అందించేందుకు చొరవ చూపాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన గ్రామ సభలు, ఇతరత్రా మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సత్వరమే పూర్తిచేసి, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ అయ్యేలా వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పక్కాగా మెనూ అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# కేతకి అనే అప్సరస మొగలి వనంగా మారింది ఈ క్షేత్రంలోనే

**జహీరాబాద్, ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి న్యూస్ )** మన భారతదేశం లో అనేక హిందూ దేవాలయాలు ఉన్నాయి. ఒక్కో ఆలయాలనికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. అలాగే కొన్ని ఆలయాల్లో అంతుచిక్కని రహస్యాలు ఎన్నో దాగి ఉన్నాయి. అలాంటి ఒక ఆలయాల్లో ఒక ఆలయమే శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయం. సంగారెడ్డిలో వెలసిన శ్రీ కేతకీ సంగ మేశ్వర స్వామి ఆలయాన్ని 'దక్షిణ కాశీ' అని కూడా అంటారు. కేతకి సంగమేశ్వర దేవాలయం తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, ఝరాసంగం మండలంలోని ఝరాసంగం గ్రామంలో ఉంది. మంజీర నదీతీరంలో వెలసి పురాతన శైవక్షేత్రంగా, దక్షిణ కాశీగా పిలుస్తున్న ఈ దేవాలయం లోని శివుడికి మొదట బ్రహ్మదేవుడు కేతకీ (మొగలి) పుష్పాలతో పూజించాడు ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించిన పౌరానిక కథలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. పూర్వం ఈ రాజ్యాన్ని పాలించే సూర్య వంశానికి చెందిన కుపేంద్ర రాజు కలలో శివుడు కనిపించాడని, ఆ తర్వాత ఆయన ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నాడని చెబుతారు. అలాగే బ్రహ్మదేవుడు ఇక్కడ శివలింగాన్ని స్థాపించాడని హిందూపురాణం చెప్పింది. ఈ ఆలయానికి సంబంధించిన మరిన్ని విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ఆలయ చరిత్ర.. పూర్వం కేతకి అనే అప్సరస కొన్ని కారణాల వల్ల ఒక ముని శాపంతో కేతకీ వనం (మొగలి వనం)గా మారింది. ఆ కేతకీ వనంలో బ్రహ్మ కూర్చొని శివుని గురించి తపస్సు చేయగా శివుడు లింగ రూపంలో ప్రత్యక్షమై బ్రహ్మ కోరిక మేరకు బాణలింగ రూపంలో అక్కడే వెలిశాడట. అలా ఈ క్షేత్రానికి కేతకీ సంగమేశ్వర క్షేత్రమని పేరు వచ్చిందని స్కంద పురాణంలో చెప్పారు. కృతయుగంలో సూర్యవంశానికి చెందిన రాజా కుపేంద్ర చర్మవ్యాధితో బాధపడేవాడట. ఎంత మంది వైద్యులు వచ్చినా అతనికి చికిత్స చేయలేకపోయారట. ఒకరోజు ఆ రాజు హఠాత్తుగా కేతకీవనానికి చేరుకున్నాడట .అక్కడ ఒక పుష్కరిణిని చూసి అందులో ఆయన స్నానం చేశాడట. దీంతో వెంటనే వైద్యులెవరూ నయం చేయలేని చర్మ వ్యాధి పూర్తిగా నయమైందని పురాణాలు





చెబుతున్నాయి. అదే రోజు రాత్రి కుపేంద్ర రాజు కూడా తన కలలో శివుడిని చూశాడని చెప్పారట. శివుడు కలలో కనిపించి తానక్కడ ఉన్నానని, దానిని వెలికి తీసి ఆలయాన్ని నిర్మించమని ఆదేశించాడట. పరమేశ్వరుని ఆదేశం మేరకు రాజు స్వామికి ఆలయాన్ని కట్టించాడు. ఈ దేవాలయానికి వెనుక భాగంలో పెద్ద గుండం ఉండటం ఇక్కడ ప్రత్యేకత. కాశీలో ప్రవహించే గంగా నది ఝరా (జలం) భూగర్భ మార్గాన వచ్చి ఈ గుండంలో కలుస్తుందని భక్తుల నమ్మకం. ఈ గుండానికి ఉన్న గోడకు ఒక రంధ్రం ఉంది. ప్రతిరోజు మధ్యాహ్నం గుండం లోని నీటిని ఆ రంధ్రం ద్వారా సగం వరకు వదిలేసి, స్వామి వారికి ఒక ఆకులో నైవేద్యం పెట్టగా అది నీటితో పాటు ఆ రంధ్రం నుండి వెళ్ళిపోతుంది. కాసేపటి తర్వాత మళ్ళీ ఆ గుండం స్వచ్ఛమైన నీటితో పూర్తిగా నిండిపోతుంది. అలాగే ఇక్కడి ఉన్న గుండంలో 8 తీర్థాలు అంటే (నారాయణ, ధర్మ ఋషి, వరుణ్, సోమ, రుద్ర, ఇంద్ర, దేటా) ఉన్నందుకు దీనిని 'అష్ట తీర్థ అమృత గుండం' అని కూడా అంటారు.

బ్రహ్మ శివలింగాన్ని స్థాపించాడు

హిందూ పురాణాల ప్రకారం విశ్వం ఆవిర్భవించిన తర్వాత బ్రహ్మదేవుడు ధ్యానం చేసేందుకు ఇక్కడికి వచ్చాడని చెబుతారు. ఇప్పుడున్న శివలింగాన్ని బ్రహ్మ ప్రతిష్టించాడని పురాణాలు చెబుతున్నాయి. ఆలయానికి సంబంధించిన మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఇక్కడ కేతకి పుష్పాలతో పూజలు చేస్తారు.

13వ శతాబ్దపు దేవాలయం

సంగారెడ్డిలో అనేక ఇతర చారిత్రక దేవాలయాలు ఉన్నాయి. అందులో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయం ఒకటి. ఇది 13వ శతాబ్దంలో నిర్మించారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ఆలయాన్ని రెండవ శ్రీశైలం అని కూడా అంటారు. ఈ దేవాలయం పటాన్చెరు మండలంలో ఉంది. శివరాత్రి సమయంలో ఇక్కడ ఐదు రోజుల పండుగ జరుపుకుంటారు.

సందర్శించాల్సిన సమయాలు ఉదయం 05:00. సాయంత్రం 08:30.

సందర్శించడానికి ఉత్తమ సమయం

శివరాత్రి, నవరాత్రి, దీపావళి, ఉగాది, కార్తీక మాసం లి ఎలా చేరుకోవాలిలి

(విమాన మార్గం) రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం – 127 3.2., (రైలు మార్గం) జహీరాబాద్ – 5 కి.మీ, మెదక్ రైల్వే స్టేషన్ – 99.1 కి.మీ,

(రోడ్డు మార్గం) ఝరాసంగం – 7 కి. మీ, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ –127 3.2,

చిరునామా : శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం, ఝరాసంగం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ 502246.

## మల్లన్న స్వామి దీవెనలు అందరిపై ఉండాలి



**జాతర మహోత్సవాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం**

**డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**

**కొల్చారం (ప్రజాజ్యోతి)** గ్రామాలలోని జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తెలిపారు.మంగళవారం నాడు మండలం లోని కిష్టాపూర్ గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి ఉత్సవాలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మల్లన్న స్వామి దీవెనలు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు . గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో పాటు కిష్టాపూర్ మల్లికార్జున స్వామి ని . మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ కొండ సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ అరుణాద్రి వెంకటరమణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీస్ మోల్సాబ్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి , యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి లు దర్శించుకున్నారు. కిష్టాపూర్ గ్రామ యాదవ సంఘ సభ్యులు నాయకులు గంధం కుమార్ . పెద్ది శ్రీశైలం మల్కే కృష్ణ అక్కెం శ్యామ్.పెద్ది నరేష్ ఎంబారి శేఖర్ జాతర నిర్వాహకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక మాత ను దర్శించుకున్న పద్మ దేవేందర్ రెడ్డి



**ఆలయంలో ప్రత్యేక పూజలు**

**మెదక్ (ప్రజాజ్యోతి )** జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో పసుపులేరు ఒడ్డున వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ 31 వ వార్షిక ఉత్సవాలలో మంగళవారం నాడు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజలపై రేణుక మాత అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు మంగ. రమేష్ గౌడ్ మాజీ ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, అరేళ్ళ విద్యాదర్ గౌడ్,తాజా మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ ఆంజనేయులు ఆర్కే. శ్రీనివాస్, జయరాజ్, నాయకులు గడ్డమీది.కృష్ణ గౌడ్, లింగారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్,పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీకి భూమి గుర్తింపు వేగవంతం చేయాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ (ప్రజాజ్యోతి )18 ఫిబ్రవరి 25**,మెదక్ జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు .మంగళ వారం పాపన్న పేట మండలం లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు ముందుగా పాపన్న పేట మండలంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమికి సంబంధించి వివిధ ప్రదేశాలను సంబంధిత ఆర్డీవో, రమాదేవి , ఇంచార్జ్ తహసిల్దార్ మహేందర్ గౌడ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన 10 నుండి 15 ఎకరాల భూమి ని గుర్తించేందుకు పాపన్నపేట మండలంలో తమ్మాయిపల్లి గ్రామంలో మరియు పాపన్నపేట గ్రామంలోని భూమిని చూడడం జరిగిందని తెలిపారు. అనువైన భూమికి సంబంధించి భూ పరిపాలన విభాగం హైదరాబాద్ వారికి ప్రతి పాదనలు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ రమాదేవి ఇన్చార్జి డిప్యూటీ తహ సిల్దార్ మహేందర్ గౌడ్, సంబంధిత రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బర్దిపూర్ ఆశ్రమానికి మహా కుంభ మేళా లో అరుదైన గౌరవం



**జహీరాబాద్, ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరాసంగం అఖిలభారత జూనా ఆఖాడ మహామం డలే శ్వర పీఠాధిపతిగా శ్రీశ్రీశ్రీ 1008 మ హంత్ డాక్టర్ సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా ఆశ్రమానికి విచ్చేసిన వారిని ఉద్దేశించి జంగమ సమాజం సభ్యులు మాట్లా డుతూ తెలంగాణ రాష్టం నుండి మహా కుంభమేళాలో దేశంలోని వివిధ ఆశ్రమాల పిఠాధిపతుల సమక్షంలో మహా మండళేశ్వర పిఠాధిఫతిగా సిద్దేశ్వర స్వామిని నియమించడం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కు దక్కడం హర్షించ దగ్గ విషయం అని అన్నారు. అనంతరం జంగమ సమాజం తరపున ఘనంగా సన్మానించిన రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి నాగయ్య స్వామి,నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి, రాజ్ కుమార్ స్వామి, చంద్ర శేఖర్ స్వామి, నరేష్ స్వామి, వీరేష్ స్వామి, మహా రుద్రయ్య స్వామి, వీరన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సెక్టోరల్ అధికారి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 18** మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఆశ్రమ పాఠశాలను జిల్లా సెక్టోరియల్ అధికారి జ్యోతి సందర్శించారు సందర్శనలో భాగంగా హెచ్ డబ్ల్యు ఓ జయరాజు ఉపాధ్యాయులతో మాట్లాడారు ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారి జ్యోతి మాట్లాడుతూ ఆపార్ ఐడీలను 100% పూర్తి చేయాలని తెలిపారు సందేహాలు ఏమైనా ఉంటే ఎమ్మార్సీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గయ్య నరేందర్ మంజుల రాజేశ్వరి సత్య గౌడ్ వినోద గేమ్ సింగ్ పి ఈ టి పానిల్ కుమార్ ఏఎన్ఎం వెన్నెల సి ఆర్ పి అంజనేయులు తదితరులున్నారు ఉన్నారు

## తలదించుకొని చదివి తలెత్తుకునేలా జీవితంలో స్థిరపడాలి



**ఎస్ఐ చంద్రమోహన్**

**జగదేవపూర్: ఫిబ్రవరి18(ప్ర జాజ్యోతి) :** జగ దేవపూర్ మం డలంలో అలీ రాజపేట్ విన్నె ంట్ హై స్కూల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాల గురించి జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ గజ్వేల్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని తెలిపారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకో వడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలను పిల్లలను ఎవరైనా అవహేళన చేసిన ఇబ్బంది పెట్టిన మౌనం వీడి డయల్ 100 కు లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667343 కాల్ చేసి తెలుపాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ బిందు మాచర్ల,ఉపాధ్యాయులు గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, కానిస్టేబుల్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్క కొమురయ్య గెలుపు టీచర్ల జీవితాల్లో మలుపు





**తెలంగాణ పలు ఉపాధ్యాయ సంఘాలు**

**జహీరాబాద్, ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి న్యూస్ )** కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపుతోనే టీచర్ల జీవితాల్లో మార్పొస్తుందని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లా ల్లోని వివిధ బీజేపీ మండలాధ్యక్షులతో సమావేశం నిర్వ హించారు. పీపుల్స్ పల్స్ సహా అనేక సర్వే సంస్థలు ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని స్పష్టం చేస్తున్నాయి. కాంగ్రెస్ కు అభ్యర్థులు దొరకక బయట నుండి అద్దెకు అభ్యర్థులను తెచ్చు కున్నాయి. బీఆర్ఎస్ అసలు పోటీలోనే లేదు.ఫిబ్రవరి 27 జరగనున్న 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవడం తథ్యం ఎన్నికల ఫలితాల తరువాత నుండి మళ్లీ అధికారంలోకి వచ్చేదాకా రాష్ట్రంలో బీజేపీయే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించ బోతోంది' అని వెల్లడించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహ రిస్తున్న తీరును చూస్తుంటే ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాకీల కాంగ్రెస్ సర్కార్ను బండకేసి బాదాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉందన్నారు. నిరుద్యోగులు, టీచర్లు, ఉద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు వెళ్ళమని పలువురు తెలంగాణ ఉద్యమకారులు వెల్లడించారు .కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డిని పట్ట భద్రులు ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో మేధావులంతా గుణ పాఠం చెప్పాలని కోరుతున్నానన్నారు. కష్టజీవి కొమురన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య అంకాపూర్ లో జన్మించిన నాయకుడు మల్క కొమరయ్య కిందిస్థాయి పేదవాళ్ల కష్టసుఖాలను వారి సమస్యలు తెలిసిన వ్యక్తి అని విద్యావ్యవస్థలో మూడు దశాబ్దాలు పైగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని వెల్లడించారు. ఉపాధ్యాయులందరికీ నా చేతులు జోడించి అడుగుతున్న ఈసారి మల్క కొమురన్నకి అవకాశం కల్పించా లని పలువురు అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి మూడుకు మూడు స్థానాలు గెలుస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు.దేశంలో మోడీ హవా నడుస్తుంది. ఇటీవల జరిగిన ఢిల్లీ ఎన్నికల్లో గెలిచి చూపించాం త్వరలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు.

## మండల అభివృద్ధి అధికారికి గ్రామ కార్యదర్శుల పెండింగ్ బిల్లులపై వినతి

**జహీరాబాద్, ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ న్యాల్కల్ గ్రామ పంచాయితిలలో గత ఆగస్టు నెల నుండి పెండింగ్ లో ఉన్న చెక్కుల చెల్లింపులు గ్రామపంచాయతిల నిర్వహణ కొరకు నిధులను విడుదల చేయాలనీ మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శు లు మండల అభివృద్ధి అధికారి కౌలాస్ రాజశేఖర్ కు వినతి పత్రం సమర్పించిన అనంతరం పలువురు గ్రామ కార్యదర్శు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతిలలో గత సంవత్స ఫిబ్రవరి 2024లో సర్పంచ్ ల కాల పరిమితి ముగిసిన నాటి నుండి గ్రామ పంచాయతిలలో రోజువారి నిర్వహణ అయిన పారిశుధ్య నిర్వహణకు ట్రాక్టర్ డిజిల్ మరమ్మత్తులు, బ్లీచింగ్, బయోటెక్స్, సాగింస్థోమల మందులు మరియు ఇ పారిశుద్ధ్య సామగ్రిని, వీధి దీపాల నిర్వహణ, త్రాగు నీటి నిర్వ హణల కొరకు పాపుల నుండి భాధ్యతగా క్రెడిట్ తీసుకొచ్చి గ్రామపంచాయతీలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నిధులు అందుబాటు గల గ్రామ పంచాయతిలలో వాటికి సంబందించిన బిల్లులనుచెక్కుల రూపంలోవారికి చెల్లించమని చెక్కులను ఐ ఎఫ్ ఎం ఎస్ నందు ఆగస్టు నుండి పేమెంట్ పెండింగ్ లో ఉన్నందున ఆర్థికంగా నిధుల కొరత తో గ్రామపంచాయతిలలో ఖర్చు చేసిన డబ్బులు చెల్లించలేని పరిస్థితి నెలకొంది, ఫర్మ్ లకు, షాపులకు వెండర్లకు ఇచ్చిన చెక్కులు గత ఆగస్టు నుండి విడుదల కాకపోవడం మరో గ్రామపంచాయతిలలో నిధులు విడుదల కాక క్రెడిట్ తెచ్చిన డిజిల్ ఇతర సామగ్రికి డబ్బులు చెల్లించక పోవడంతో పాపు యజమానులు వెండర్లు మళ్ళీ సామగ్రిని ఇవ్వడానికి మొగ్గుచూపడం లేదని, పెట్రోల్ బంకుల వారు గ్రామపంచాయతి ట్రాక్టర్ లకు డీజిల్ పోయడానికి మొగ్గ చూపడం లేదని అదేవిదంగా రాబోవు వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య



ఎదురు కాకుండా చూడాలంటే నీటి నిర్వహణ సమర్థవంతంగా చేయవలసి ఉంటుందని కాని ఈ నెల ఆఖరు వరకు వారికి సంబందించిన చెల్లింపులు జరగని పక్షంలో వారు గ్రామపంచాయతికి క్రెడిట్ ఇచ్చే పరిస్థితులలో లేరని తెలిపారు.2024 ఆగస్టు నుండి ఐ ఎఫ్ ఎం ఎఫ్ లో పెండింగ్ లో ఉన్నచెక్కు వెంటనేపేమెంట్స్ చేయగలరని నిధులు అందుబాటులో లేని గ్రామ పంచాయతిలలో ఖర్చు చేసిన డబ్బులు చెల్లి పరిస్థితి లేనందున గ్రామ పంచాయతీలనిర్వహణకు అవసరం ఉన్ననిధులను నేరుగా టి ఎస్ బి పాస్ ఖాతాకు పే చేయాలని, అదే విధంగా గ్రామపంచాయతి సాధారణ నిధులను ట్రెజరీకి అనుసందానం లేకుండా నేరుగా చెల్లింపులు జరు అవకాశం కల్పించ వలసినదిగా కోరుతున్నామని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పలువురు తెలిపారు.ఫర్మ్ వారు క్రెడిట్ మార్చి వరకు ఇవ్వలేకపోతే గ్రామపంచాయతీల నిర్వాహణ చేయలేమని తెలిపారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో అరుణ జ్యోతి, భీం రావ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక నగర్ సీనియర్ సిటిజన్ సొసైటీ ఆత్మీయ సమ్మేళనం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ డివిజన్ వినాయక నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో శ్రీ వినాయక నగర్ సీనియర్ సిటిజన్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆసరా సర్కిల్ 3 హయత్ నగర్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సొసైటీ కమిటీ సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు నిండిన వారికి ఘనంగా సత్కరించడం జరిగింది. హరిశంకర్, రాములు అనే ఇద్దరు కవులను సైతం ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి తమకు హామీ ఇచ్చారని తెలిపారు, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కళ్లెం బ్రదర్స్ కమ్యూనిటీ హాల్ను ఏసీ హాల్ గా మార్చినందుకు వారికి కృతజ్ఞత తెలియజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన సీనియర్ సిటిజన్స్ కోసం భోజన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కే. లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు రావుల వెంకటరెడ్డి, రాజారావు, ప్రధాన కార్యదర్శి టి. కృష్ణయ్య, సంయుక్త కార్యదర్శి పి. రామచంద్రారెడ్డి, కోశాధికారి పి. సత్తయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి కాశీం గౌడ్, రాములు ,విజయ్ చందర్, కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, సదానందం, నరసింహారెడ్డి ,వీరేశం, గౌరవ సలహాదారులు జగన్మోహన్రావు, మధుసూదన్ రెడ్డి, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మగ్గం నగర్ నుండి హెచ్ఎంటి రోడ్డుకులింకు రోడ్డు ఏర్పాటు చేయాలని వినతి పత్రం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** జగద్గిరిగుట్ట మగ్దుమ్ నగర్ సబ్ స్టేషన్ పక్కనుండి హెచ్ఎంటి పైప్ లైన్ రోడ్డు వరకు లింక్ రోడ్డు పొడిగించాలని దీనివలన లింకు రోడ్డుల వలన ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని జగద్గిరిగుట్టలో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కులం హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డును ఏర్పాటు చేయాలని ఉప కమిషనర్ గాలరామారం మల్లయ్య జిహెచ్ఎంసి కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య వినతి పత్రం ఇచ్చారు స్పందించిన డిసి సర్వే జరిపి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు

## నిజాంపేట్ మధురనగర్ అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50,000/- విరాళం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురనగర్ కాలనీలో అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ రూ.50,000/- ను అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రావు,సిహెచ్ లింగయ్య, రామ లక్ష్మారెడ్డి, వరికుప్పల దశరథ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు అందజేశారు. వారికి ఆలయ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు

## దుండిగల్ ప్రజలకు అండగా ఉంటా... కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద దుండిగల్ గ్రామ ప్రజలు తనతో కలిసి వారి సమస్యలను వివరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 453,454 లలో ఆర్టిఓ ఆఫీస్ ఏర్పాటు కోసం కేటాయించిన 40 ఎకరాల భూమిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. బిఆర్ఎస్ నాయకులు మాకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇపిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసారన్నారు. దుండిగల్ గ్రామ ప్రజలు,రైతులు తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. దుండిగల్ గ్రామ ప్రజలు రైతులు అధైర్యపడవద్దు, మీ అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమస్యను మన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి.. మీ సమస్యను పరిష్కరిస్తానన్నారుఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ మాజీ ఎంపీటీసీ బండారి మహేష్ మాజీ వార్డు సభ్యులు పిట్లా నాగార్జున చెల్మల్ లక్ష్మణ్ పిట్లా సత్యనారాయణ మరియు నాయకులు ఆకుల ప్రేమకుమార్ పటేల్ దొంతి మహేశ్ ముదిరాజ్ తలారి రాజకుమార్ ముదిరాజ్ కావాలి శశి కుమార్ పఒడగ శ్రీశైలం ముదిరాజ్ చినంగి మల్లేష్ ఉప్పరి కృష్ణ పాటు పాల్గొన్నారు..

# సిపిఐ వేసిన బస్తీలో ఉన్నంతకాలం సత్తయ్య గుర్తుండిపోతారు

**-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్.**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి ) :** సిపిఐ కుత్బుల్లాపూర్ మాజీ మండల కార్యదర్శి గిరి నగర్, జగద్గిరిగుట్ట, గూడెంమెట్,మక్దుం నగర్,లెనిన్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్ లాంటి అనేక బస్తీలను నిర్మించినటువంటి కామ్రేడ్ సత్తయ్య ఏడవ వర్ధంతిని నేడు గుబురు గుట్టలో ఉన్న వారి స్మారక స్థూపం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ నరసయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ యేసు రత్నం , నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ పాల్గొని సత్తయ్య ఆటో యూనియన్ నుంచి మొదలుకొని పొట్లూరు నాగేశ్వరరావు చేత సిపిఐ పార్టీ నాయకత్వం 1970 లో ఆ కామ్రేడ్ సత్తయ్య సిపిఐ పిలుపునిచ్చినటువంటి భూ పోరాటం కార్యక్రమానికి నాయకత్వం వహించి వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కామ్రేడ్ సత్తయ్య దక్కుతుందని, కామ్రేడ్ సత్తయ్య కామ్రేడ్ నాగయ్యలు కలిసి ఎన్నో బస్తీలు నిర్మించారని వారి నిస్వార్థ పోరాట ఫలితమే నేడు వేలాదిమంది ఇక్కడ నివసించడానికి కారణమైందని కావున ప్రతి ఒక్కరూ వారు చేసిన సేవలను ప్రజలకు తెలియజేసి వారిని ప్రజల్లో చిరస్థాయిగా నిలబెట్టడానికి ప్రయత్నం చేయాలని కార్యకర్తలను కోరారు. కామ్రేడ్ నాగయ్య కామ్రేడ్ సత్తయ్యలు అనేక పోరాటాలు చేసి ఎన్నో ఎకరాలు పంచినప్పటికీ వారి సొంతానికి ఎదగలేదని అది సిపిఐ పార్టీ ఇచ్చినటువంటి స్ఫూర్తి అని, ఆస్ఫూర్తితోనే నేటి కార్యకర్తలు పనిచేయాలని డబ్బు, పదవి ఇవేవీ శాశ్వతం కాదని ప్రజలకు చేసే సేవనే శాశ్వతం అని గుర్తుపెట్టుకుని రాజకీయాలు చేయాలని సూచించారు. వారి సహచరులు బాల్నర్సయ్య, నరసయ్య వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ , మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, డి హెచ్ పి ఎస్ నాయకులు రాములు కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి యాకూబ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, మల్లేష్, శ్రీ మల్లయ్య, ఖాదర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చాం

**ఈవీ వాహనాలను ప్రజలు ప్రోత్సహించాలి**

**రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, ఉదారత నిర్ణయాలతో రాష్టంలో ఈవీ వాహన యుగం రాబోతుంది**

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కాలుష్యాన్ని తగ్గించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవి వాహనాలను ప్రోత్సహిస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం న్యూ బోయిన్ పల్లిలోని నెక్స షోరూంలో ఈ వితార ఎం ఎస్ ఐ ఎల్ మొదటి ఎలక్ట్రికల్ కార్ ను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, జనరల్ మేనేజర్ సురేష్ బాబు, సీఈఓ హరేరామ సింగ్, సీనియర్ మేనేజర్ రమణ రెడ్డి, రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఈవీ పాలసీ వాహనదారుల్ని ఆకర్షిస్తుండడంతో కార్లు, ఆటోలు, మోటార్ సైకిళ్ళ కొనుగోలు క్రమంగా పెరుగుతోందని, పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతోందంటూ రాష్ట్ర ప్రభుత్వం ఈవీ కొత్త పాలసీ విధానాన్ని అమల్లోకి తెచ్చిందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రోడ్ టాక్స్ తో పాటు రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ను కాలుష్య రహితంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టనుంది. ఆదాయం కంటే హైదరాబాద్లో నివసించే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, హైదరాబాద్ను గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని, కాలుష్యం కారణంగా ఢిల్లీ ప్రజలు ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్నారని సమస్య చాలా తీవ్రంగా మారిందని, హైదరాబాద్లో అలాంటి పరిస్థితి రాకుండా తెలంగాణ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది అని తెలిపారు. తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు, విధానాలు తీసుకుంటుందో ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణను ప్రోత్సహించడానికి అనేక ప్రాంతాలలో ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రాజ్ పుత్, హేమంత్, గజానంద్ శేఖర్, రాము గౌడ్, నెక్స షో రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఫ్లెక్సీలు తీస్తే తీయండి... నా ఫ్లెక్సీలు మాత్రం తియ్యకండి

**ఫ్లెక్సీలను తొలగిస్తున్న అధికారులను అసభ్య పదజాలంతో దూషించడం ఎమ్మెల్యేకు ఎంతవరకు సమంజసం**

**కాంగ్రెస్ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం యుగంధర్ రెడ్డి**



**బాలానగర్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీలను తీస్తే తీయండి కానీ ఈనెల 19న తన జన్మదినం సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసే ఫ్లెక్సీలను మాత్రం తియ్యొద్దని దయచేసి ప్రాధేయపడుతున్నానని చెప్పకనే చెప్తున్నాడని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ ఎద్దేవా చేశాడు. ఫ్లెక్సీల తొలగింపు విషయంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేస్తూ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న అధికారులను ఒక ఎమ్మెల్యేగా ఉండి నోటికి వచ్చినట్లు తిట్టడం ఎంతవరకు సమంజసమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు వాళ్ళ విధులు నిర్వహించనీయకుండా ఎమ్మెల్యే బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఫ్లెక్సీల తొలగింపుకు సంబంధం లేదు. ఫ్లెక్సీల కు సంబంధించిన చట్టం గురించి బిఆర్ఎస్ ప్రభుత్వమే గత పదేళ్లలో ఒక్కటి కూడా ఉండకుండా తొలగించిందని చెబుతున్న ఎమ్మెల్యే, మరి ఇప్పుడు ఫ్లెక్సీల తొలగింపుకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని తీవ్రంగా విమర్శించారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓపిక కోల్పోతున్నాడని అన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

**– ఫిబ్రవరి 20 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**– చెవెళ్ల డివిజన్ పిడిఎస్ యూ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్**



**చేవెళ్ల ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని చెవెళ్ల డివిజన్ పిడిఎస్ యూ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఫిబ్రవరి 20 న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో చలో హైదరాబాద్ పోస్టర్ ను చెవెళ్ల డివిజన్ పిడిఎస్ యూ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యం ఇంటింటి సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చేసిన వాగ్దానాలు 14 నెలలు పూర్తవుతున్న అమలు కాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎన్నికలలో ఇచ్చిన హామీలు ప్రకటించిన పథకాలని అమలు చేస్తామని నేటికి అమలు చేయకపోవడం ఏంటని విమర్శించారు. మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పథకాలను అమలు చేయలేక కాలయాపన చేస్తుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో పాలకులకు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పేదోడిని కొట్టి ఉన్నోనికి పెట్టు అనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని విమర్శించారు. తక్షణమే ప్రజలకు ఇస్తామన్న గ్యారెంటీలను హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ప్రజల పట్ల మొండి వైఖరి కలిగి ఉన్నాయని ప్రజలు చైతన్యవంతులై పాలకులకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయాలని 20 న హైదరాబాదులో నిర్వహిస్తున్న ప్రదర్శన సభకు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్, నరేష్, శ్రీనాథ్, పోచయ్య, నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారకరత్న ద్వితీయ వర్ధంతి




**ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన సతీమణి నందమూరి అలేఖ్య**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** సినీహీరో స్వర్గీయ నందమూరి తారకరత్న ద్వితీయ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి బాలయ్య యువసేన ఆధ్వర్యంలో జేఎన్టీయూ సర్కిల్ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఆయన సతీమణి నందమూరి అలేఖ్య విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆటో కార్మికులకు, జేఎన్టీయూ సెక్యూరిటీ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్దార్ పటేల్ నగర్ గ్రేస్ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అట్లూరి దీపక్, పవన్ మార్ని, కోటి ఆతోట, చెరుకూరి రవి, మదన్మోహన్, కోగంటి ప్రసాద్, రాజేష్ సొడోజు, కాకర్ల గోపికృష్ణ, చావా వినయ్, బత్తుల మణిదీప్, సాయి కుమార్, కర్నాటి కొండలరావు, విక్రమ్ సింహ, అఖిల్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


# కాలని అభివృద్ధికి సంక్షేమ సంఘం సభ్యులు కలిసికట్టుగా పని చేయాలి



**ఎమ్మెల్యే కె.పి.వివేకానంద.**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి) :** పేట్ బాషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గార్డెన్ బస్తీ కొత్తగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, బస్తీ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. అలాగే కాలని అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాలని సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి నిరుడు రాజేష్, ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్, కే శారద, కార్యనిర్వాహ అధ్యక్షురాలు సిహెచ్ దివ్య, కోశాధికారి సిహెచ్ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి మహేశ్వర్, బి సిద్దేశ్వర్, జాయింట్ సెక్రెటరీ జి సందీప్, జి భరత్, జీ బన్నీ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మెడిటేషన్ తో మానసిక ప్రశాంతత తో పాటు ఆలోచన విధానాన్ని పెంపొందింప చేస్తుంది



**కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

**బాలానగర్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరూ మెడిటేషన్ చేస్తే మానసిక ప్రజలతో పాటు ఆలోచన విధానాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందింప చేస్తుందని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లో ఓంశాంతి బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో 89వ అవతరణ, శివజయంతి ఉత్సవాలన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి విచ్చేసి ఓంశాంతి జెండా ఎగురవేసి సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మెడిటేషన్ తో ఆలోచనల్లో స్పష్టత ఏర్పడుతూ జీవశక్తిని పెంచి భావోద్వేగాలకు చలించకుండా మరింత ఆనందంగా ఉండేలా చేస్తుందని తెలిపారు. అలాగే బ్రహ్మకుమారీస్ సంస్థ వారు శివరాత్రి సందర్భంగా ప్రతియేటా ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తునందుకు వారికి అభినందనీయం అని తెలుపుతు నావంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుంది కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ కుటుంబసభ్యులు బీకే సరోజ, దీదీజీ చీఫ్ హెడ్ ఎస్ ఆర్ నగర్, బీకే జ్యోతి సిస్టర్ వినాయక నగర్ ఇంచార్జి, బీకే మాధవీ బాలానగర్ బ్రాంచ్ ఇంచార్జి తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి



బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

**చొప్పదండి ,ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ పట్టబద్రుల్ని కోరారు. మంగళవారం చొప్పదండి పట్టణంలో అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో పలు వార్డ్ లలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో గెలిచిన బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు నిరుద్యోగుల పక్షాన కానీ వారి సమస్యల్ని శాసనమండలిలో ఏనాడు ప్రస్తావించలేదని అన్నారు. తెరాసకు అభ్యర్థులు కరువయ్యారని, అధికార పార్టీకి గ్రాడ్యుయేట్ అభ్యర్థి తప్ప టీచర్స్ఎమ్మెల్సీఅభ్యర్థి లేరని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. గ్రూప్1 ఉద్యోగుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర బిజెపి కార్యకర్తలదే అని, 317జీవోను రద్దు చేయాలని ఉపాధ్యాయుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర కేంద్ర హొంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ దన్నారు. నిరుద్యోగుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన బీజేపీని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు.కార్యక్రమంలో గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, తాదూరి రామకృష్ణ, అనుమండ్ల కోటేష్, అర్థవెల్లి శ్రీనివాస్, స్వర్గం కళ్యాణ్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, దూస రాజు తదితరులు ఉన్నారు.

# మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం




**చొప్పదండి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మార్క్ ఫెడ్ సౌజన్యంతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కందులను శుభ్రం చేసి మార్కెట్ యార్డుకు తీసుకురావాలని అన్నారు. తద్వారా ప్రభుత్వం కల్పించే మద్దతు ధర 7550 రూపాయలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రవణ్ కుమార్, మార్కెడ్ సిబ్బంది సాయిరాం, మార్కెట్ సిబ్బంది తిరుపతి, గంగబాబు, రంగస్వామి, సొసైటీ సిబ్బంది శంబయ్య ,రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# నాటు సారా అమ్ముతూ పట్టుబడిన వ్యక్తులను తాసిల్దార్ ముందు బైండోవర్..

నిషేధిత గుడుంబా తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తప్పవు..

ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్..



**ముత్తారం జనవరి,18 (ప్రజా జ్యోతి) :** మంగళవారం రోజు మండలంలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మంథని ఆధ్వర్యంలో నాటు సారాయి తయారీ అమ్మకం రవాణా మొదలగు వాటి పై సమాచారం మేరకు మండలంలోని లక్కరం, కాశిపెల్లి సర్వారం, పోతారం, పారుపల్లి ముత్తారం గ్రామాలలో అనుమానిత వ్యక్తుల ఇండ్ల వద్ద సోదాలు నిర్వహించరు. లక్కరం గ్రామంలో ఒక మహిళ వ్యక్తిని నాలుగు లీటర్ల నాటు సారాయి అమ్మకాలు జరుపుతుండగా పట్టుకుని కేసు నమోదు చేశారు. గతంలో తాడిచెర్ల ప్రాంతం నుండి ముత్తారం మండలంకు నాటు సారాయి రవాణా చేస్తూ పట్టుబడిన అజ్మీర మాలతి, అజ్మీర నాయుడు అను ఇద్దరు వ్యక్తులను ముత్తారం తహసిల్దార్ ఎదుట సంవత్సర కాలానికి ఒక లక్ష రూపాయల వ్యక్తిగత పూచికత్తుతో బైండ్ ఓవర్ చేసినట్లు ఎక్సైజ్ శాఖ ఎస్సై సాయికుమార్ తెలిపారు. మండల పరిధిలో ఎలాంటి వారైనా గుడుంబా తయారీ కానీ అమ్మకాలుగాని రవాణా కానీ చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాస్, శ్యామ్, రవి పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరయ్యె విద్యార్థులకు తాగునీటి ఏర్పాట్లు చేయించాలి

గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మొగురం రమేష్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి) :** ఫిబ్రవరి 23 న గురుకులాల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఉన్నందున పిల్లల కోసం వేసవి కాలం అయినందున పిల్లలకు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ సెంటర్ పద్ద పాఠశాలలకు జిల్లా కలెక్టర్ లు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ గురుకులాల విద్యార్థి హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ ఆయా జిల్లా కలెక్టర్లు ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు.

# దేశాభివృద్ధిలో మైనింగ్ రంగమే అత్యంత కీలకం

సింగరేణి సీఅండ్ఎండీ బలరామ్

**గోదావరిఖని , ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి) :** దేశ అభివృద్ధిలో మైనింగ్ రంగమే అత్యంత కీలకమని సింగరేణి సీ అండ్ ఎండి అండ్ బలరాం అన్నారు.హైదరాబాద్ లో మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో ఖనిజ అన్వేషణ ఆత్మనిర్భర్ వికసిత భారత్-2047 వైపు ముందడుగు అనే అంశంపై రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు.మంగళవారం జరిగిన ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగానికి కీలక పాత్ర పోషిస్తుందన్నారు.2047 నాటికి దేశాన్ని అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని, క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన ఎంతైనా అవసరం ఉందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై అధ్యయనానికి సింగరేణి తరపున



చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం,బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు.ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు,ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని,రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.లిథియం,కోబాల్ట్,నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు.దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు.వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,ఆటోమేషన్ వంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్ లో విస్తృతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. అక్రమ మైనింగ్ ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు.ఈ సదస్సులో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్(కమర్షియల్)వి.సురేశ్,డైరెక్టర్ (టెక్నికల్),ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్,చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్,సలహాదారు ఎ.కె.శుక్లా,విశ్రాంత డైరెక్టర్ సత్పతి,ఎన్ ఎల్ సీ రిటైర్డ్ సీఎండీ సురేంద్ర మోహన్,సింగరేణి జీఎం(కోఆర్డినేషన్) శ్రీ ఎస్డి.ఎం.సుభానీ,ఎంఈఏఐ సభ్యులు,మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# ప్రసన్న హరికృష్ణకు గౌడ సంఘాల మద్దతు

గౌడ సంఘాలు కలసికట్టుగా కృషి చేయాలి...

గొప్ప మనసున్న మహానుభావుడు ప్రసన్న హరికృష్ణ...

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి):** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణకు గౌడ సంఘాలు మద్దతు ప్రకటించాయి. మంగళవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేఖర్ల సమావేశంలో గౌడ అఫీషియల్స్,ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ( జీవోపిఏ) కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షులు కోడూరి మహేందర్ గౌడ్, కోశాధికారి పర్మాల మురళి గౌడ్‌లు మాట్లాడుతూ పట్టభద్రుల ఉన్నతి కోసం, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడానికి తన 19 సంవత్సరాల ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ గెలుపు కోసం గౌడ సంఘాలు



కలసికట్టుగా కృషి చేయాలన్నారు. పేద విద్యార్థుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు, అవసరమైన వారికి ఉచితంగా స్టడీ మెటిరియల్, పాఠ్యపుస్తకాలు అందిస్తున్న గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి ప్రసన్న హరికృష్ణ అని ఆయనకు పట్టభద్రులు, నిరుద్యోగులు, యువత అండగా నిలువల్సిన తరుణమిదేనన్నారు. కరోనా సమయంలో చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో తల్లిదండ్రులు చనిపోయి అనాథలైన ఇద్దరు అమ్మాయిల దాదాపు మూడు లక్షలు అందజేసిన గొప్ప మనసున్న మహానుభావుడు ప్రసన్న హరికృష్ణ అని పట్టభద్రుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న ఆయన ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారనే నమ్మకం ఉండడం వలన గౌడ సంఘాల ద్వారా ఆయనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వారు వెల్లడించారు. పట్టభద్రులు,నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, యువత పక్షాన తన గొంతు వినిపించడానికి ఈ ఎన్నికల బరిలో నిలిచిన అయనను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో గౌడ సంఘాల నాయకులు పార్వతి నర్సయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బుర్ర ముత్తయ్య గౌడ్, వంగ వెంకటయ్య గౌడ్, పంజాల లచ్చయ్య గౌడ్, కోడూరి మహేందర్ గౌడ్, మంద పరశురాం గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, నేరెల్ల నాగన్న గౌడ్, గడ్డమీది రాజేశం గౌడ్, పంజాల మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి...



ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని ముఖ్య కార్యకర్తలకు దిశ నిర్దేశించిన ఎమ్మెల్యే విజయ రమణారావు సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,-కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి “అల్ఫోర్స్” డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం సుల్తానాబాద్ పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానాయక్ దామోదర్ రావు,పట్టణ అధ్యక్షులు అబ్బాయి గౌడ్,మండల అధ్యక్షులు చిలుక సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ హై స్కూల్ విద్యార్థులచే వార్షిక స్పోర్ట్ మీట్




ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాదికారి

**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి18, ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణంలో గౌతమ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో జరిగిన వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి వాసం భీమయ్య పావురాన్ని ఎగురవేసి, స్కూల్ చైర్మన్ కంది కైలాసం స్పోర్ట్స్ జెండా ను ఎగుర వేయగా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులచే క్రీడా జ్యోతి నీ వెలిగించి లాంఛనంగా క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులు మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉంటారని, మెదడు చురుకుగా పని చేసి చదువుల్లో రాణిస్తారని, ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన స్కూల్ విద్యార్థులను అభినందించారు, కంది కైలాసం మాట్లాడుతూ స్కూల్ లో విద్యార్థులకు ప్రతి ఏడాది ఇలాగే వార్షిక స్పోర్ట్ మీట్ నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ దీనిద్వారా విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించడం జరుగుతుందనితెలిపారు.ఈ స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులు చేసిన పిరమిడ్స్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి., విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా ఈ స్పోర్ట్స్ మీట్ ను చూస్తూ ఆనందం వ్యక్తం చేశారు.,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వాసం భీమయ్య, ఆలయ కమిటీ మెంబర్లు అశోక్ రావు, వెంకట్ రావు, విఠలయ్య, చిరంజీవి, నర్సింగరావు, మురళీ మనోహర్ చారీ బిజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, తపస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు వోద్నాల రాజశేఖర్, స్కూల్ చైర్మన్ కంది కైలాసం, పాఠశాల కరస్పాండెంట్ కంది అన్నపూర్ణ కైలాసం, స్కూల్ సిబ్బంది ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయిలో ఉత్తమ పీ.యు మేనేజర్ గా అవార్డు అందుకున్న వర్ణ సింధు రెడ్డి..

ప్రపంచంలోని 16దేశాల నుండి 26సంస్థల పనితీరు పరిశీలన..

నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ పనితీరుపై హర్షం..

మేనేజర్ వర్ణ సింధు రెడ్డికి ఘన సన్మానం..

**చిగురుమామిడి ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి) :** ఉత్తమ ప్రతి యాజమాన్య పథకం(బి.సి.ఐ) అంతర్జాతీయ కాన్ఫరెన్స్ మలేషియా దేశంలో ఫిబ్రవరి 12నుండి 15వరకు జరిగిన ప్రపంచంలోని 16దేశాల నుండి 26సంస్థలకు చెందిన వివిధ ప్రతినిధుల సదస్సులో పాల్గొన్నట్లు నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ మేనేజర్ వర్ణ సింధూ రెడ్డి తెలిపారు.ప్రతి సంవత్సరం ప్రపంచ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేనేజర్ ను ఎంపిక చేయడంలో భాగంగా ఈ సంవత్సరం 16దేశాలలోన 26సంస్థల పనితీరును పరిశీలించి అత్యంత ప్రతిభ కనబరిచిన మన దేశానికి చెందిన నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థలో పనిచేస్తున్న హుజురాబాద్ కు చెందిన వర్ణ సింధూ రెడ్డి అను తనను ఉత్తమ పి.యు మేనేజర్ గా ఎంపిక చేసి అవార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టుగా నవక్రాంతి రైతు ఉత్పత్తి ధారుల సంస్థ ను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ అవార్డులను నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ తరపున ప్రాజెక్టు కోఆర్డినేటర్ బోట్ల సతీష్ కుమార్ మలేషియా దేశంలో స్వీకరించడం జరిగిందన్నారు.ఈ



సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వర్ణ సింధూ రెడ్డిని, ఉత్తమ ప్రాజెక్టు గా నిలబెట్టిన బొట్ల సతీష్ కుమార్ ని,సిబ్బందిని వివిధ దేశాల ప్రతినిధులు నవ క్రాంతి రైతు ఉత్పత్తి ధారుల సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది,సభ్యులు,రైతులు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ లో వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ.డబ్ల్యూ. ఎఫ్- ఇండియా అసోసియేట్ డైరెక్టర్ పుల్లూరి వంశీకృష్ణ,ప్రాజెక్టు కోఆర్డినేటర్ బొట్ల సతీష్ కుమార్,పి-యు మేనేజర్ మహేందర్, భారతదేశం,వివిధ దేశాలకు చెందిన 80మంది ప్రతినిధులు పాల్గొన్నట్లు వివరించారు.

# మోడల్ స్కూల్లో మహిళా శిశు సంరక్షక శాఖావారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు..

**చిగురుమామిడి ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి) :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ములకనూరు మోడల్ స్కూల్లో మహిళా శిశు సంరక్షక శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు కవిత,శైలజ మాట్లాడుతూ విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం ఏ విధంగా ఉంటుందో,విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తును ఏ విధంగా కోల్పోతున్నారో వాస్తవిక సంఘటనల ఆధారంగా వివరించారు.మత్తు పదార్థాల బారిన పడకుండా బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.ఈ




కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, తెలుగు ఉపాధ్యాయ బృందం సరిత ఝాన్సీ పావని, రమ్య పాల్గొన్నారు.

# జనావాసం లోకి దుప్పి

డీర్ పార్క్ కు తరలించిన అటవీ శాఖ అధికారులు



**కొడిమ్యాల,ఫిబ్రవరి 18,(ప్రజాజ్యోతి):**మండలం పూడూరు గ్రామంలోకి మంగళ వారం ఉదయం అటవీ ప్రాంతంలో నుండి దారి తప్పి చుక్కల దుప్పి గ్రామంలోకి వచ్చింది.దారి తెలియక అటు ఇటు పరిగెత్తుతూ గాయపడటంతో స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.వారు దుప్పిని పట్టుకొని మొదట స్థానిక వెటర్నరీ ఆసుపత్రిలో చికిత్స చేయించి అనంతరం కరీంనగర్ లోని జింకల పార్కు కు తరలించినట్లు అటవీ శాఖ అధికారి మొయినుద్దీన్ తెలిపారు.

# వేమన శతక పద్య గలళర్చనలో రికార్డ్ సృష్టించిన టాలెంట్ స్కూల్ విద్యార్థులు.

**సత్తుపల్లి ఫిబ్రవరి18 ప్రజా జ్యోతి. :** అంతర్జాతీయ మాతృ బాషా దినోత్సవ సందర్భంగా సత్తుపల్లిలో స్వర్గీయ గార్లపాటి పాపచలం, స్వర్గీయ బొల్లేపల్లి సత్యనారాయణ రాజు, ఆశా స్వచ్ఛంద సంస్థ, గంద్ర రామి రెడ్డి లక్ష్మీ కాంతమ్మ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేమన శతక పద్య గలళర్చనలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు 140 మంది విద్యార్థులు 100పద్యాలు గళర్చన చేసి, తెలుగు రాష్ట్రాల స్థాయిలో రికార్డు నెలకొల్పారు. ఈ వేమన పద్య గళార్చన ద్వారా విద్యార్థులలో తెలుగు భాష పట్ల అభివృద్ధి కనబడిందని, తల్లిదండ్రులు కూడా సంతృప్తి వ్యక్తపరిచారని, స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి ఎన్ రాజేశ్వర్ రావు జేవియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ గోపి గారు, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ గారు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్ రాజు,



లైబ్రరీయన్ రామకృష్ణ మరియు నిర్వాహకుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అందించారని అన్నారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో , యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్



కరస్పాండెంట్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలోనే ఒకే ఒక టాలెంట్ పాఠశాల నుంచి 140 విద్యార్థులకు వంద పద్యాలు చెప్పి రికార్డ్ సృష్టించారని అన్నారు. ఈ వేమన శతక ప్రత్యేకత వల్ల పిల్లలకు తెలుగు చాలా సులభంగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ గుర్తింపు.

**సత్తుపల్లిఫిబ్రవరి18ప్రజాజ్యోతి.:** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇంజ నీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్/జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ద్వారా ప్రతిష్టాత్మకమైన అటానమస్(స్వయంప్రతిపత్తి) గుర్తింపు ఏ వై 2025-26సంవత్సరం నుండి లభించినట్లు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ శ్రీ దాసరి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు యు జి సి జే ఎన్ టి యు అందించే ప్రతిష్టాత్మకమైన అటానమస్(స్వయ ంప్రతిపత్తి) గుర్తింపు లభించినట్లు ఈ గుర్తింపు లభించినట్లు తెలియజేశారు. తమ కళాశాల ఈ ఘనత సాధించిన సందర్భంగా అధ్యాపక బృందానికి, సిబ్బందికి, విద్యార్థినీ, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామర్థ్యత, ఆధునిక మౌలిక వసతులు, అనుభవం కలిగిన అధ్యాపకుల కృషి ద్వారా ఈ ఘనత సాధించుకోగలిగామని అన్నారు. అటానమస (స్వయంప్రతిపత్తి) ద్వారా సాంకేతిక మార్పులకు అనుగుణంగాపా ఠ్యాంశాలను, కోర్సులను మార్చుకునే అవకాశం ఉందన్నారు. ఈ గుర్తింపుతో



తమకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. మేకింగ్ ఇండియా నినాదంతో తమ కళాశాల ద్వారా సరికొత్త ఉత్పాదనలు తయారు చేసే స్థాయికివిద్యార్థినీ,విద్యార్థులను తయారు చేసేందుకు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ శ్రీ బండి.పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థినీ,విద్యార్థులకు మరియు తల్లీదండ్రులకు కృతజ్ఞతలు/ అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్:వూటుకూరి. శేషారత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడంతోపాటు పరిశ్రమలతో సంబంధాలను మరింతగా పెంపొందించుకోవడానికి అటానమస్ వల్ల సాధ్యపడుతుందన్నారు. విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యా విధానాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడుతుందని అటానమస్ సాధనతో తమపై మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. ప్రతిష్టాత్మకమైన అటానమస్ (స్వయంప్రతిపత్తి) గుర్తింపు ద్వారా సొంతంగా తమ పరీక్షలు నిర్వహణ చేసుకోవచ్చన్నారు. పాఠ్యాంశాలను తయారు చేసుకోవడంతో పాటు కోర్సులను మార్చుకొని వీలు కలుగుతుంది. విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధి సాధించడంతో పాటు పారిశ్రామికంగా శిక్షణ ఇచ్చేందుకు ఈ గుర్తింపు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కళాశాల ట్రైనింగ్%ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్:డియన్ వి కృష్ణారెడ్డి, అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు పాల్గొన్నారు.

## కల్లూరు విద్యార్థినులకు బహుమతులు



**కల్లూరు ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** సత్తుపల్లిలో జరిగిన వేమన శతక పద్య గళార్చన పోటీల్లో కల్లూరు ఎన్ఎస్పీ ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలు గెలుపొందారు. పాఠశాల విద్యార్థులు మేరుగు హర్షిణి,మేరుగు గౌతమి,పిట్టల వైష్ణవి,లింగాల భాగ్యలక్ష్మి,లింగాల శ్రీలక్ష్మి ఉమా రేణుక,చదల శైలజ, మేరుగు అవంతిక ప్రతిభ చాటారని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి తెలిపారు. కల్లూరు ఎంఈఓ పి.నివేదిత విద్యార్థినులను సన్మానించి, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, ఏం వెంకటేశ్వర్లు,పి శ్రీనివాస్,పిఈటి వీరరాఘవయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతి భాయ్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంగళవారం జిల్లా ఆసుపత్రిలో విద్యార్థులకు కంటి పరీక్షలు జరుపుతున్న ప్రత్యేక వైద్య శిభిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి కళావతి బాయి సందర్శించి కంటి పరీక్షల తీరును పరిశీలించి వైద్యులతో చర్చించారు. జిల్లాలో ఆర్ బి ఎస్ కె టీమ్ లో అప్తాలమిక్ ఆఫీసర్లు రెండు విడతలుగా అన్ని



స్కూల్ లో విద్యార్థులకు స్క్రీనింగ్ చేసి దాదాపు 3500 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి కంటి వైద్యులచే స్క్రీనింగ్ జరిపి అవసరమైతే కళ్ళజోళ్ళు పంపిణి చేస్తామని ఆమె చెప్పారు. ఆపరేషన్ అవసరం అనుకుంటే హైదరాబాద్ పంపి తగిన చికిత్సలు అందిస్తామని చెప్పారు. పిల్లలకు పగడబందీగా వైద్యులు కంటి పరీక్షలు జరిపి కంటి సమస్యలను గుర్తించాలని, తద్వారా కంటి సమస్యలు చేసి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజెషన్ అధికారి డాక్టర్ చందునాయక్, డెమో సాంబశివరెడ్డి, కంటి వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులు పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలి







**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**రైతులకు సోలార్ ప్యానల్ పంపు సెట్ల ఏర్పాటుకు చర్యలు**

**సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆధునిక పద్ధతులను పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై మాట్లాడారు. చీమలపాడు గ్రామంలో వెంకటేశ్వర్లు రైతుకు చెందిన పామాయిల్ పంటను, శ్రీనివాసరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట, ఆయిల్ పామ్ సాగు, విద్యుత్, ఇతర సమస్యలపై పంట పొలం వద్ద చెట్టు నీడన క్రింద కూర్చొని జిల్లా కలెక్టర్ రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగునీటి వసతి ఎంత వరకు ఉంది, పంటల దిగుబడి, రైతులకు గిట్టుబాటు అవుతుందా వంటి పలు అంశాలను ఆరా తీసి పలు సూచనలు చేశారు. అటవీ ప్రాంతమైనందున విద్యుత్ కనెక్షన్లు పొలాలకు అధికంగా లేవని, సబ్సిడీతో పొలాల వద్ద మోటార్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపడతామని అన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన ప్రతి రైతుకు సోలార్ ప్యానల్స్ దశల వారీగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు వల్ల చాలా లాభాలు ఉంటాయని, అంతర్ పంటల ద్వారా మొదటి 3 సంవత్సరాలు ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట దిగుబడి ప్రారంభమైన తర్వాత సంవత్సరానికి లక్షకు తగ్గకుండా రైతులు ఆదాయం సంపాదిస్తారని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకు కోతుల సమస్య ఉందని, సోలార్ ఫెన్సింగ్ వేయడం ద్వారా సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు ఉంటాయని కలెక్టర్ రైతులకు సూచించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఎక్కడ అమ్ముతున్నారో తెలుసుకున్న కలెక్టర్, రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసేలా కార్యాచరణ చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మోర్, డి మార్ట్ వంటి షాపులతో మాట్లాడి పెద్దగా పంట పండే గ్రామాలకు నేరుగా వచ్చి కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఒకసారి వేస్తే 20 సంవత్సరాల వరకు పంట వస్తుందని, నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసేలా చేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ అన్నారు. ప్రజలకు కూడా డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు పంపిణీకి చర్యలు చేపట్టాలని అన్నారు. డ్రాగన్ పంటల వద్ద సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రైతు పొలాల సాయిల్ టెస్టింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు. వేసవి కాలంలో మట్టి పరీక్షలు చేయాలని, రాబోయే నెల నుంచి సామర్థ్యం ప్రకారం మట్టి నమూనా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అటవీ రక్షణ చట్టాల కారణంగా విద్యుత్తు లైన్లు ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు. రైతులకు అవసరమైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకముందే ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో రోడ్డు సమస్య ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, అటవీ నిబంధనలకు లోబడి గ్రామాలలో అవసరమైన మట్టి రోడ్ల ఏర్పాటుకు ఉపాధి హామీ క్రింద చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనర్హులకు ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు అందితే వివరాలు అందిస్తే విచారించి చర్యలు చేపడతామని, అదే విధంగా అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేయడం జరుగుతుందని, మొన్న పెట్టిన జాబితా తొలి జాబితా మాత్రమేనని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. ఉపాధి హామీ క్రింద రైతులకు నీటిగుంటలు ఏర్పాటుకు అవకాశం ఉందని, అవసరం, ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే వారి పొలాలలో ఉపాధి హామీ నిధులు వినియోగించి నీటి గుంటలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామ సభలలో తీర్మానం చేస్తే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. చెరువు నీళ్ల వినియోగించేలా చెక్ డ్యాం నిర్మాణ అవకాశాలు పరిశీలిస్తామని అన్నారు. సన్న రకం వడ్లకు సంబంధించి బోనస్ నివేదికలు ప్రభుత్వానికి అందాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. రైతు రుణమాఫీ సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, సింగరేణి మండల తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, ఉద్యానవన శాఖ అధికారి వేణు, పంచాయతీ సెక్రటరీ కె. రామకృష్ణ, ఆర్ ఐ, ఏ.పి ఓ., సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికుల పట్ల మర్యాదతో ప్రవర్తిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడండి.



**సిబ్బందిలో నైపుణ్యం పెంపొందించేందుకు శిక్షణా తరగతులు డీఎం రాజ్యలక్ష్మి.**

**సత్తుపల్లి ఫిబ్రవరి18 ప్రజా జ్యోతి.:** ఆర్టీసీ ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ,సంస్థ అభివృద్ధికి సిబ్బంది పాటుపడాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి సిబ్బందిని కోరారు. మంగళవారం సత్తుపల్లి డిపోలో సిబ్బందికి నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బందిలో నైపుణ్యం పెంపొందిస్తూ, సొంతదారుని భావన కల్పించి,సంస్థ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా శిక్షణ తరగతులు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రతి ఒక్క సిబ్బందిబాధ్యతా యుతంగా ఐక్యతతో పనిచేస్తే సంస్థ అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. ఆర్టీసీ ఉద్యోగులు డ్రైవర్లు,కండక్టర్లు వివిధ విభాగాల సిబ్బందికి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను ఏ విధంగా సాధించాలి అనే విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్, మరియు వివిధ లఘు చిత్రాల ద్వారా సిబ్బందికి వివరించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించడం, నైపుణ్యంతో వృత్తిలో రాణించడం, సమిష్టి గా ఎలాంటి సమస్య అయినా ఎదుర్కొనే విధంగా సిబ్బంది నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆమె తెలియజేశారు. సిబ్బందికి సొంతదారుని భావన కలిగే విధంగా ఉదాహ రణలతో కూడిన ఆటలను ఆడించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలు ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా వాసవి క్లబ్.




**అంత్యక్రియలకు 20వేలు అందజేత.**

**సత్తుపల్లి ఫిబ్రవరి18 ప్రజా జ్యోతి .:** నిరుపేద ఆర్యవైశ్యులకు వాసవి క్లబ్ అండగా ఉంటుందని,వాసవి క్లబ్ ఖమ్మం జిల్లా 106 ఏ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పరిటాల వరలక్ష్మి మంగళవారం అకాల మృతి చెందడంతో, దహన ఖర్చుల నిమిత్తం వాసవి క్లబ్ బుగ్గపాడు కపుల్స్ అధ్యక్షుడు కొనగల సతీష్ ఆధ్వర్యంలో వరలక్ష్మి కుటుంబ సభ్యులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాసవిక్లబ్ బుగ్గపాడు కపుల్స్ సేవలను ప్రశంసించారు. రీజియన్ సెక్రటరీ దూపకుంట్ల వీర రాఘవులు ఇచ్చిన సమాచారంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ సహకారముతో తక్షణమే ఈ నగదును మంజూరు అయ్యేవిధంగా కృషి చేశామన్నారు. బుగ్గపాడు క్లబ్ పరిధిలోని 14 గ్రామాల్లో నివాసముంటున్న ఆర్యవైశ్యులు ఎవరైనా చనిపోతే టీ, అల్పాహారం, భోజనాలు ఏర్పాటుచేసి దహన సంస్కారాలు అయ్యేవరకు పర్యవేక్షించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఆఫీసర్ గంగిశెట్టి గంగాధర జగదీష్,వైస్ గవర్నర్ మా శెట్టి వరప్రసాద్, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ గుంటుపల్లి దివాకర్ గుప్తా, వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్ రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, కర్పూరపు మురళి, మాడ సాయిరాం, వేములలక్ష్మీనారాయణతదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో బియ్యం వితరణ



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలోని ఆల్ పెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో మంగళవారం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితికి బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపేందుకు యశోద ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలు అయినా కొనియాడారు. తమ అసోసియేషన్ తరపున తమవంతు సాయంగా బియ్యం అందిస్తున్నామని, పట్టణంలో ఉన్న మిగతా స్వచ్ఛంద సంస్థలు అలాగే గ్రామ పెద్దలు యశోద ఫౌండేషన్ వారికి సహకరించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్,డి. కృష్ణమూర్తి, ఎం వి ఎస్ నారాయణ, నాళం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# చరణ్ సరసన క్రేజీ బ్యూటీ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఇటీవలే గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చారు. డైరెక్టర్ శంకర్ తెరకెక్కించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో కియారా అద్వానీ కథానాయికగా నటించింది. ఈ సినిమా మిక్స్డ్ టాక్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీ తర్వాత చరణ్ డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తుంది. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా తర్వాత చరణ్.. డైరెక్టర్ సుకుమార్ కాంబోలో మరో మూవీ రానుంది. చరణ్ కెరీర్ లో 17వ సినిమాగా వస్తున్న ఈ మూవీ అప్డేట్స్ పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. తాజాగా ఈ మూవీ గురించి కొన్ని రూమర్స్ తెరపైకి వచ్చాయి. చరణ్ నటించనున్న ఈ సినిమాను పక్కా యాక్షన్ ప్యాక్డ్ జానర్లో రూపొందించనున్నారట సుకుమార్. అలాగే ఈ సినిమాలో మరో సర్ ప్రైజింగ్ సైతం ఉంటుందట. ఇందులో చరణ్ డ్యూయల్ రోల్ లో కనిపిస్తాడని అంటున్నారు. అయితే ఇందులో ఎంతవరకు నిజం ఉందనేది తెలియాల్సి ఉంది. అలాగే ఈ సినిమాలో చరణ్ సరసన నేషనల్ క్రష్ రష్మిక మందన్నా నటించనుందని అంటున్నారు. ప్రస్తుతం రష్మిక వరుస విజయాలతో ఫుల్ జోష్ మీదున్న సంగతి తెలిసిందే. యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాలు హిట్స్ కావడంతో ఈ బ్యూటీకి మరిన్ని ఆఫర్స్ వస్తున్నాయి. ఇప్పటికే సుకుమార్ డైరెక్షన్లో పుష్ప 1, 2 చిత్రాల్లో నటించిన రష్మిక.. ఇప్పుడు మరోసారి సుకుమార్ చిత్రంలో నటించనుందట. ఇప్పుడు చరణ్ సరసన కనిపించనుందట ఈ బ్యూటీ. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. గతంలో రంగస్థలం సినిమాను నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఇప్పుడు సుకుమార్, చరణ్ కొత్త సినిమాను నిర్మించనున్నారట.



# అనుపమ బర్త్ డే.. పరదా టీమ్ స్పెషల్ విషెస్

అనుపమ పరమేశ్వరన్ నటిస్తోన్న తాజా చిత్రం పరదా. ఈ చిత్రానికి ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను ఆనంద మీడియా బ్యానర్లో విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇవాళ అనుపమ బర్త్ డే కావడంతో ఓ వీడియోను విడుదల చేశారు. దాదాపు 20 సెకన్లపాటు ఉన్న మూవీ క్లిప్‌ను షేర్ చేస్తూ అనుపమకు పుట్టినరోజ శుభాకాంక్షలు తెలిపారు. భిన్నమైన సోషియో ఫాంటసీ కథగా రానున్న ఈ చిత్రంలో అనుపమ సుబ్బు అనే పాత్రలో అభిమానులను అలరించనున్నారు. ఈ చిత్రంలో దర్శన రాజేంద్రన్, సంగీత కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ప్రభాస్ ఫౌజీలో మహారాణి ఎవరు?

సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి రూపొందిస్తున్న ఫౌజీ (ప్రచారంలో ఉన్న టైటిల్) శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్స్ తో పాటు వివిధ లొకేషన్లలో నాన్ స్టాప్ చిత్రీకరణ చేస్తున్నారు. ది రాజా సాబ్ కు బ్రేక్ ఇచ్చి మరీ స్పీడ్ పెంచారంటే డార్లింగ్ ఈ సబ్జెక్టు మీద ఎంత మనసు పెట్టాడో అర్థం చేసుకోవచ్చు. మైత్రి మూవీ మేకర్స్ బడ్జెట్ విషయంలో రాజీ పడకుండా తెరకెక్కిస్తున్నారు. హీరోయిన్ ఇమాన్వి లుక్స్, నటన చాలా బాగా వచ్చాయని ఇన్ సైడ్ టాక్. స్వాతంత్రం రాక ముందు జరిగే నేపథ్యంలో ఫౌజీ కథ జరుగుతుందన్న విషయం తెలిసిందే. అయితే కీలకమైన ఒక యువ మహారాణి పాత్ర కోసం క్రేజీ హీరోయిన్ ని సెట్ చేసే పనిలో హను రాఘవపూడి ఉన్నట్టు లేటెస్ట్ అప్డేట్. మొదటి ప్రాధాన్యంగా అలియా భట్ పేరు పరిశీలనలో ఉన్నట్టు వినికిడి. అయితే ఆర్ఆర్ఆర్ భామ ఖాళీగా లేదు. డేట్లు అంత సులభంగా దొరికే పరిస్థితి లేదట. ఫౌజీలో నిడివి పరంగా ఎక్కడ కాల్ షీట్లు అవసరం లేదు కాబట్టి వీలైనంత వేగంగా పూర్తి చేసేలా హామీ ఇస్తే కనక ఒప్పుకునే ఛాన్స్ లేకపోలేదు. అదే కనక జరిగితే క్రేజ్ మరింత పెరుగుతుంది. కానీ ఈ పాత్ర ప్రభాస్ కు జోడి కాకపోవచ్చు. కీలక మలుపుకు దోహదం చేస్తుంది తప్పించి హీరోతో ప్రేమలో పడే టైపు కాదట. ఇంకొంచెం క్లారిటీగా చెప్పాలంటే సీతారామంలో రష్మిక మందన్న తరహాలో ట్విస్టులను అనుసంధానం చేసే తరహాలో డిజైన్ చేసినట్టు చెబుతున్నారు. మరి ఇమాన్వి క్యారెక్టర్ ఏంటంటే సైనికుడైన ప్రభాస్ ని ప్రేమించే ఒక మధ్యతరగతి యువతిగా స్పెషల్ గా ఉంటుందట.



# అల్లు అర్జున్, అట్లీ మూవీలో జాన్వీ కపూర్



పుష్ప 2 సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్ షేక్ చేశాడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. డైరెక్టర్ సుకుమార్ రూపొందించిన ఈ ప్రాజెక్ట్ థియేటర్లలో రూ.1600 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ తన నెక్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ త్రివిక్రమ్ దర్శకత్వంలో చేయనున్నట్లు వార్తలు వినిపించాయి. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ క్రమంలోనే తాజాగా బన్నీ కొత్త సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ తెరపైకి వచ్చింది. త్రివిక్రమ్ సినిమా కంటే ముందే అల్లు అర్జున్ డైరెక్టర్ అట్లీతో ఓ సినిమా చేయనున్నాడనే టాక్ నడుస్తుంది. అల్లు అర్జున్, అట్లీ కాంబోలో రాబోతున్న సినిమా షూటింగ్ త్వరలోనే స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమా గురించి ఓ ఆసక్తికర విషయం నెట్టింట వైరలవుతుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రంలో నటుడు అల్లు అర్జున్ సరసన నటి జాన్వీ కపూర్ కథానాయికగా నటించనుందని సినీ వర్గాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఇందులో జాన్వీ కపూర్ పోషించే పాత్ర పై ఇప్పటివరకు సరైన క్లారిటీ రాలేదు. ఇంతకు ముందు జాన్వీ ఎన్టీఆర్ నటించిన దేవరా సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. నటి జాన్వీ కపూర్ ప్రస్తుతం రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు పుచ్చి బాబు సనా దర్శకత్వంలో ఒక చిత్రంలో నటించనుంది. జాన్వీ కపూర్ తన సినిమాల ఎంపిక విషయంలో అచి తూచి నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పుడు డైరెక్టర్ అట్లీ, అల్లు అర్జున్ కాంబోలో రాబోయే ప్రాజెక్ట్ జాన్వీ కెరీర్ మలుపు తిప్పడం ఖాయంగా కనిపిస్తుంది. దర్శకుడు అట్లీ సల్మాన్ ఖాన్ తో యాక్షన్ సినిమా చేయడానికి చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ భారీ బడ్జెట్ చిత్రానికి తాత్కాలికంగా %ూ%6 అని పేరు పెట్టారు. ఇందులో రజనీకాంత్ తో పాటు ఖాన్ కూడా కనిపిస్తారని

# మృణాల్ ఫేవరెట్ హీరో అతనేనట..



బాలీవుడ్ నుంచి టాలీవుడ్ లోకి అడుగు పెట్టిన ముద్దుగుమ్మల్లో మృణాల్ ఠాకూర్ ఒకరు. జెర్సీ రీమేక్ సినిమాతో బాలీవుడ్ లో మంచి విజయాన్ని అందుకుంది మృణాల్ ఠాకూర్ ఆతర్వాత తెలుగులోకి అడుగుపెట్టింది. ఆతర్వాత సీతారామం సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2022లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకుంది. సీతారామం సినిమాలో సీతామహాలక్ష్మీ పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించింది ఈ బ్యూటీ. తొలి సినిమాతోనే తెలుగులో భారీ విజయాన్ని అందుకున్న మృణాల్. ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో నటించింది. వీటిలో హాయ్ నాన్న సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఫ్యామిలీ స్టార్ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. కానీ మృణాల్ క్రేజ్ మాత్రం ఎక్కడా తగ్గలేదు. కాగా ఈ అమ్మడు దుల్కర్ సల్మాన్ చిత్రం సీతారామం ద్వారా మలయాళీలకు పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. రీసెంట్ గా మృణాల్ కేరళలో పర్యటించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనకు ఇష్టమైన మలయాళ నటుడు ఎవరో చెప్పింది. కేరళ పర్యటన సందర్భంగా, ప్రెజెంటర్ రంజిని హరిదాస్ మీకు ఇష్టమైన మలయాళ నటుడు ఎవరు.? అని అడిగారు. దుల్కర్ కాకుండా మీకు ఇష్టమైన మలయాళ నటుడు ఎవరు.? దీనికి మృణాల్ "మమ్మూట్టి" అని సమాధానం చెప్పింది. ఆయన సినిమాలన్నీ నాకు ఇష్టం. ఆయన ఎన్నో సినిమాల్లో నటించారు. కానీ, అవన్నీ భిన్నంగా ఉంటాయి. మృణాల్ ఠాకూర్ మమ్ముట్టిని రాక్ స్టార్ అని తెలిపింది. కాగా 32 ఏళ్ల మృణాల్ ఠాకూర్ తన నట జీవితాన్ని సీరియల్స్ ద్వారా ప్రారంభించింది . మృణాల్ హీరోయిన్ గా 2014లో మరాఠీ చిత్రం హలో నందన్ లో నటించింది.. ఆమె మొదటి హిందీ చిత్రం లవ్ సోనియా, 2018లో విడుదలైంది. ఆ తర్వాత సూపర్ 30, జెర్సీ వంటి అద్భుతమైన చిత్రాలలో కనిపించిన మృణాల్, 2022 చిత్రం సీతారామంలో తన పాత్ర ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967